తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

స్టేట్ రౌండప్
STATE ROUNDUP

ప్రజాజ్యోతి తెలంగాణ | మంగళవారం 30-4-2024 | పేజీల్-12

## బీఆర్ఎస్ పాలనలో జోకర్‌గాళ్ళు, బ్రోకర్‌గాళ్ళు

కాంగ్రెస్ కార్నర్ మీటింగ్‌లో ఎమ్మెల్యే కోమటిరెడ్డి

సిద్దిపేట,ఏప్రిల్29: పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా చేర్యాల పట్టణంలో భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి మద్దతుగా కార్నర్ మీటింగ్ జరిగింది. ఈ మసమావేశంలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి , జనగామ జిల్లా అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పాలనలో జోకర్ గాళ్ళు, బ్రోకర్ గాళ్ళు ఎక్కువని విమర్శించారు. పల్లా రాజేశ్వర్ రెడ్డి జనగామలో దొంగ ఓట్లతో గెలించడని తెలిపారు. ఫోన్ ట్యాపింగ్‌తో, గతంలో బీఆర్ఎస్ గెలవడం జరిగిందన్నారు. ప్రస్తుతం ఫోన్

మిగతా 2లో..

# ఓటమి భయంతో బీఆర్ఎస్, కాంగ్రెస్ జతకట్టాయి

400 సీట్లలో బీజేపీ విజయం సాధించేలా ముందుకు

కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఆశాభావం



హైదరాబాద్,ఏప్రిల్29: లోక్ సభ ఎన్నికల వేళ ఓటమి భయంతో బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండు పార్టీలు బిజెపిని నిలువరించే ఆలోచనతో జతకట్టార్నారు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు తోడుగా ఎంఐఎం పార్టీ కుమ్మక్కై తప్పుడు ప్రచారం చేస్తోందని ఆరోపించారు. రిజర్వేషన్లు తీసేస్తారని, హైదరాబాద్ను కేంద్రపాలిత ప్రాంతంగా ప్రకటిస్తారని తప్పుడు ప్రచారం చేస్తూ తలాతోక లేకుండా వ్యవహరిస్తున్నాయన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల్లో కిందస్థాయి నాయకులెవ్వరూ వారి మాటలను నమ్మడం లేదని చెప్పారు. హైదరాబాద్లో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు.. మజ్లిస్ పార్టీ గెలుపు కోసం ప్రయత్నం చేస్తున్నాయని ఆరోపించారు. ఓల్డ్ సిటీలో ఓవైసీని గెలిపించాలని పార్టీ హైకమాండ్ నుంచి ఆదేశాలొచ్చాయని

మిగతా 2లో..

## నేడు తెలంగాణ పదో తరగతి ఫలితాలు

విడుదలకు విద్యాశాఖ ఏర్పాట్లు పూర్తి

హైదరాబాద్,ఏప్రిల్29: తెలంగాణ పదో తరగతి పరీక్షల ఫలితాల కోసం ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న విద్యార్థులకు అలర్ట్. పదో తరగతి ఫలితాలను విడుదల చేసేందుకు విద్యాశాఖ అన్ని ఏర్పాట్లు చేసింది. నేడు ఉదయం 11 గంటలకు పాఠశాల విద్యాశాఖ కమిషనర్

మిగతా 2లో..



## ఈఏపీసెట్ పరీక్షల హాల్‌టికెట్లు విడుదల

హైదరాబాద్,ఏప్రిల్29: తెలంగాణలో అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాలకు జరగనున్న టీఎస్ ఈఏపీసెట్ పరీక్షల హాల్‌టికెట్లు విడుదలయ్యాయి. ఫార్మసీ విభాగానికి సంబంధించిన హాల్‌టికెట్లను మాత్రమే విడుదల చేసిన అధికారులు.. ఇంజినీరింగ్ స్ట్రీమ్ హాల్‌టికెట్లను మే 1న అందుబాటులోకి తేనున్నారు. విద్యార్థులు తమ రిజిస్ట్రేషన్ నంబర్, పుట్టిన తేదీ వివరాలను ఎంటర్ చేసి తమ హాల్‌టికెట్లు పొందొచ్చు. మే 7 నుంచి 11వ తేదీ వరకు టీఎస్ ఈఏపీసెట్ పరీక్షలు జరగనుండగా.. మే 7, 8 తేదీల్లో

మిగతా 2లో..

## మాదిగజాతిని ఎదగకుండా చేస్తున్న రేవంత్

పాలనలో కేసిఆరే నయం

అన్న మోత్కుపల్లి

హైదరాబాద్,ఏప్రిల్ 29: పరిపాలనలో రేవంత్ రెడ్డి కంటే కేసీఆరే నయం అనిపిస్తుందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు

మిగతా 2లో..



# అధికారం ఊడబీకినా కేటీఆర్ అహంకారం తగ్గలేదు

ఓడిపోతారనే భయంతో కాంగ్రెస్, బీఆర్ఎస్ కుమ్మక్కు

ఇరుపార్టీలు ప్రజల్లో భయందోళనలను సృష్టిస్తున్నారు

## ఎంపీ బండి సంజయ్ కుమార్

హైదరాబాద్,ఏప్రిల్29: కేంద్రంలో మళ్లీ బీజేపీ అధికారంలోకి రాగానే ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లను రద్దు చేస్తారంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన ఆరోపణలను బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ కొట్టిపారేశారు. ఓడిపోతారనే భయంతో కాంగ్రెస్, బీఆర్ఎస్ కుమ్మక్కై ఒకే స్వరాన్ని విన్పిస్తూ ప్రజల్లో భయందోళనలను స్రృష్టిస్తున్నాయని మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయా నేతలకు సవాల్ విసిరారు "డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగానికి అనుగుణంగా రిజర్వేషన్లను బీజేపీ ప్రభుత్వం యధాతథంగా కొనసాగిస్తుంది. ఈ మాటకు మేం కట్టుబడి ఉన్నాం. ఇదే విషయంపై బీజేపీ పక్షాన నేను ప్రమాణం చేసేందుకు సిద్ధంగా ఉన్నా. మా రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డిని కూడా ఒప్పించి తీసుకొస్తా.. డేట్, టైం, వేదిక మీరే ఫిక్స్ చేయండి. అదే సమయంలో రాజ్యాంగ స్ఫూర్తికి భిన్నమైన, సుప్రీం తీర్పుకు వ్యతిరేకమైన ముస్లిం రిజర్వేషన్లను రద్దు చేస్తామని ప్రమాణం చేసే దమ్ము మీకుందా?"అని సీఎం, కేటీఆర్ లకు సవాల్ విసిరారు. రిజర్వేషన్ల రద్దు పేరుతో

మిగతా 2లో..

## తెలంగాణలో మెజార్టీ సీట్లు బిజెపివే

బిజెపి నేత తమిళసై సౌందర్యరాజన్

హైదరాబాద్,ఏప్రిల్ 29: తెలంగాణలో బీజేపీ మెజారిటీ సీట్లు గెలుస్తుందని మాజీ గవర్నర్ తమిళి సై ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రచారం కోసం హైదరాబాద్ వచ్చిన తమిళి సై పార్టీ ఆఫీసులో బీజేపీ కార్యకర్తలతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆమె.. వీలైనన్ని ఎక్కువ స్థానాల్లో ప్రచారం చేస్తానని చెప్పారు. అధిష్టానం ఎక్కడి నుంచి ప్రచారం చేయమంటే.. అక్కడి నుంచి చేస్తానని చెప్పారు. రిజర్వేషన్లు తీసే ప్రసక్తే లేదని.. దీనిపై ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. సోమవారం ఉదయం చెన్నై నుంచి హైదరాబాద్ కు వచ్చిన ఆమెకు బీజేపీ నేతలు రైల్వే స్టేషన్లో ఘన స్వాగతం పలికారు. ఆమెతో పాటు

మిగతా 2లో..



## ఈఏపీసెట్ పరీక్షల హాల్‌టికెట్లు విడుదల

మొదటిపేజీ తరువాయి..

అగ్రికల్చర్ అండ్ ఫార్మసీ విభాగానికి సంబంధించిన పరీక్షలు జరగనున్నాయి. మే 9, 10, 11 తేదీల్లో ఇంజినీరింగ్ స్ట్రీమ్ పరీక్షలు నిర్వహిస్తారు. ఈ ఏడాది ఈఏపీ సెట్‌కు మొత్తంగా దాదాపు 3.54 లక్షల మంది విద్యార్థులు రిజిస్ట్రేషన్లు చేసుకోగా.. అగ్రికల్చర్ అండ్ ఫార్మా విభాగానికి 1,00,260 మంది దరఖాస్తు చేసుకున్నట్లు ఈఏపీసెట్ కన్వీనర్ డీన్ కుమార్ వెల్లడించారు. మిగతా అందరూ ఇంజినీరింగ్‌కు దరఖాస్తు చేశారని తెలిపారు.

## మాదిగజాతిని ఎదగకుండా చేస్తున్న రేవంత్

మొదటిపేజీ తరువాయి..

జ

మోత్కుపల్లి నర్సింహులు పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి మాదిగ జాతిని ఎదగకుండా బొంద పెట్టే ప్రయత్నం చేస్తున్నాడని ఆయన మండిపడ్డారు. హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. రేవంత్ కంటే కేసీఆరే నయం అనిపిస్తుంది. సాగునీరు లేక పొలాలు ఎండిపోతున్నాయి. కరెంటు లేదు. దళితబంధు లేదు. రైతు బంధు లేదు. తులం బంగారం లేదు. రూ. 2500 మహాలక్ష్మి పథకం లేదు. ఈ రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం నడుస్తుంది. రేవంత్ రెడ్డిని కలుస్తున్న వాళ్ళు మొత్తం రియల్ ఎస్టేట్ వ్యాపారులే. వారు తప్ప, పేదలు ఎవరు రావట్లేదు. పేరుకి ప్రజాపాలన అని పెద్ద పెద్ద మాటలు మాట్లాడుతున్నారు. ప్రగతి భవన్‌లో ప్రజాపాలన అని పెట్టి 3 రోజులకే మూసేశారు. ఒక్కసారి వచ్చిన సీఎం రేవంత్ రెడ్డి మళ్ళీ ఎందుకు రాలేదు? అంత పని ఏం ఉంది? అని మోత్కుపల్లి నర్సింహులు నిలదీశారు. సీఎం రేవంత్ రెడ్డి ఏ ఒక్క స్కీమ్ మీద కూడా దృష్టి పెట్టడం లేదు. ఏమైనా అంటే పైసల్ లేవు.. పైసల్ లేవు అంటావు.. పైసల్ ఉంటే నువ్వు ఎందుకు, పైసల్ లేకున్నా పనులు చేయగలిగిన వాడే సమర్థుడు. ఇదేమి వ్యాపార సంస్థ కాదు.. ప్రజాసంస్థ అని కాంగ్రెస్ నేత మోత్కుపల్లి నరసింహులు పేర్కొన్నారు

## బిబి పాటిల్ కాన్వాయ్‌లో డబుబ్లు పట్టివేత

మెదక్,ఏప్రిల్29: జహీరాబాద్ బీజేపీ ఎంపీ అభ్యర్థి బీబీ పాటిల్ కాన్వాయ్‌లో డబ్బులు దొరకడం కలకలం రేపింది. వివరాల్లోకి వెళ్తే.. ఎన్నికల కోడ్ నిబంధనలకు అనుగుణంగా పోలీసులు తనిఖీలు చేపడుతున్నారు. ఇందులో భాగంగా మెదక్ జిల్లా టెక్మాల్ మండలం బొడ్మాట్ పల్లి చెక్ పోస్ట్ వద్ద పోలీసులు వాహన తనిఖీలు చేయగా బీబీ పాటిల్ కాన్వాయ్‌లో 1.60 లక్షలు స్వాధీనం చేసుకున్నారు.

ఇందుకు సంబంధించిన ఎలాంటి ఆధారాలు చూపించకపోవడంతో నగదు సీజ్ చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# అధికారం ఊడబీకినా కేటీఆర్ అహంకారం తగ్గలేదు

మొదటిపేజీ తరువాయి..

కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు కుమ్మక్కై ప్రజల ఆత్మ స్థైర్యాన్ని దెబ్బతీసే కుట్ర చేస్తున్నాయని మండిపడ్డారు.బండి సంజయ్ అవినీతిపరుడంటూ కేటీఆర్, పొన్నం ప్రభాకర్ చేసిన ఆరోపణలపై తీవ్రంగా స్పందించారు. "నేను అవినీతికి పాల్పడితే ఇన్నాళ్లు అధికారంలో ఉన్నది మీరే కదా%ౌ % నాపై ఎందుకు చర్యలు తీసుకోలే? ఎందుకు ఆధారాలు చూపలే. 10 ఏళ్లు అధికారంలో ఉండి ఏం పీకినవ్. మీ ఆస్తిపాస్తులపై, నా ఆస్తిపాస్తులపై విచారణకు సిద్ధమా? నేను రడీ%ౌ% అట్లాడే అవినీతి, ఆస్తులపై దేవుడి ముందు ప్రమాణం చేసేందుకు సిద్దమా?.."అంటూ సవాల్ విసిరారు.ఈరోజు ఉదయం కరీంనగర్ లోని ఎంపీ కార్యాలయంలో వివిధ టీవీ ఛానళ్ల ప్రతినిధులు బండిసంజయ్ ను కలిసి రిజర్వేషన్ల రద్దు, హైదరాబాద్ ను కేంద్ర పాలిత ప్రాంతంగా మార్చేందుకు బీజేపీ కుట్ర చేస్తోందంటూ కాంగ్రెస్, బీఆర్ఎస్ చేసిన ఆరోపణలను ప్రస్తావించగా సంజయ్ పై విధంగా స్పందించారు. ఏమన్నారంటే%ౌ తెలంగాణలో బీఆర్ఎస్ భూస్తాపితం కావడానికి ప్రధాన కారణం కేటీఆర్. జనం ఛీ కొట్టినా ఆయనకు అహంకారం తగ్గలేదు. కళ్లు నెత్తికెక్కి మాట్లాడుతున్నడు. అమెరికాలో చిప్పలు కడిగిన బతుకు నీది. మీ అయ్య లేకపోతే%ౌ% నిన్ను కుక్కలు కూడా దేఖవు. అమెరికాలో రబ్బరు చెప్పులు, ముడతల చొక్కతో తిరిగే నువ్వు మీ అయ్య టీఆర్ఎస్ పెడితే వచ్చి సిరిసిల్ల టిక్కెట్ పై పోటీ చేసి కేకే మహేందర్ రెడ్డి పొట్ట కొట్టిన నీచుడివి. అధికారంలో ఉంటూ కేటీఆర్ చేసి అవినీతి, అక్రమాల చిట్టాతోపాటు ఆయన భాగోతమంతా బయటకు తీస్తున్నా. త్వరలోనే ప్రజల ముందు పెడతా. నేను మా అయ్య పేరు చెప్పుకుని రాలే. 1994లోనే అర్బన్ బ్యాంకు డైరెక్టర్ గా గెలిచిన. ఆ తరువాత కూడా మళ్లీ డైటరెక్టర్ గా గెలిచిన. 2005 నుండి రెండు సార్లు కార్పొరేటర్ గా పోటీ చేసిన గెలిచిన. 2014, 18లో ఎమ్మెల్యేగా పోటీ చేసిన. 2019లో ఎంపీగా పోటీ చేసి 89 వేలకుపైగా మెజారిటీతో గెలిచిన. బండి సంజయ్ 5 ఏళ్లు గాలి తిరుగుళ్లు, గాలి మాటలు చెప్పుడు తప్ప ఏం తెలుసని అంటావా? మీ లెక్క గాలి మాటలు చెప్పి వేల కోట్లు దోచుకోవడం నాకు తెల్వదు. మీ చెల్లి లెక్క గాలి మాటలు చెప్పి పంజాబ్, ఢిల్లీలో లిక్కర్ దందాలు చేయడం తెల్వదు%ౌ అకాల వర్షాలతో రైతులు పంట నష్టపోయి అల్లాడుతుంటే అధికారంలో ఉండి కేసీఆర్ నయాపైసా ఇయ్యకపోతే వాళ్ల దగ్గరకు పోయి అండగ నిలిచిన. రుణమాఫీ ఇయ్యకుంటే, వడ్లు కొనకపోతే రైతుల పక్షాన పోరాడిన%ౌ% నిరుద్యోగులకు ఉద్యోగాలియ్యకుండా రోడ్డునపడేస్తే వాళ్ల పక్షాన కొట్లాడి జైలుకు పోయిన. 317 జీవో సవరించాలని ఉద్యోగులు రోడ్డున పడితే వాళ్ల పక్షా ధర్నాలు చేసి జైలుకు పోయిన. ప్రజా సమస్యలపై ఐదేళ్లపాటు లాఠీదెబ్బలు తిన్న. వందల కేసులు పెట్టినా వెరవకుండా పోరాడిన. మీ ద్రుష్టిలో ఇవన్నీ గాలి తిరుగుళ్లా? ప్రజా సమస్యలను గాలికొదిలేసి, ప్రశ్నించిన వాళ్లను రాచిరంపాన పెట్టి మీరు మాత్రం విదేశాలకు వెళ్లి వేల కోట్లు దాచి పెట్టుకోవడమే మీ ద్రుష్టిలో మంచి తిరుగుళ్లా?.. సిగ్గుండాలే. జనం గద్దె దించి మీ కుటుంబాన్ని ఛీ కొట్టినా ఇంకా బుద్దిరాలే. జూన్ 4 తరువాత జనం బీఆర్ఎస్ పార్టీని పాతాళంలోకి తొక్కబోతున్నరు. అప్పుడైనా మీకు బుద్ది రావాలని కోరుకుంటున్నా..' అని బండి సంజయ్ అన్నారు.

# ఓటమి భయంతో బీఆర్ఎస్, కాంగ్రెస్ జతకట్టాయి

మొదటిపేజీ తరువాయి..

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఫిరోజ్ ఖాన్ బహిరంగంగా చెప్పారన్నారు. తెలంగాణలో అనేక నియోజకవర్గాల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు సైలెంట్□గా కనపడుతున్నాయన్నారు. రిజర్వేషన్ల విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన ప్రకటన అవాస్తమని అన్ని వర్గాల ప్రజలకు అర్థమైనట్లు తెలిపారు. గత శాసనసభ ఎన్నికల్లో 6 గ్యారంటీలు ఇచ్చి, 100 రోజుల్లో అమలు చేస్తామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ.. గ్యారంటీలను అమలు చేయడంలో వైఫల్యం చెందిందని విమర్శించారు. దేశంలో నరేంద్ర మోదీ చేసిన అభివృద్ధి పనులు చాలా స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఒక్క అవినీతి ఆరోపణ లేకుండా.. నీతి, నిజాయితీతో నరేంద్ర మోదీ ప్రభుత్వం పాలన అందిస్తోందని కొనియాడారు. నరేంద్ర మోదీ అన్ని వర్గాల ప్రజల్లో తనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో 400 సీట్లలో విజయం సాధించేలా ముందుకెళ్తున్నారని తెలిపారు. భారతీయ జనతా పార్టీ చివరి శ్వాస వరకు పేద ప్రజలకు రిజర్వేషన్లను మరింత సమర్థవంతంగా అమలు జరిగేలా కృషి చేస్తుందని స్పష్టం చేశారు. బడుగు, బలహీన వర్గాల ప్రజలకు, పేదలకు మరింత మేలు జరగాలని ఆర్ఎస్ఎస్ చీఫ్ కూడా మరింత స్పష్టంగా చెప్పారు. ఆ విషయాన్ని భారతీయ జనతా పార్టీ తరఫున పునరుద్ఘాటిస్తున్నామన్నారు. రిజర్వేషన్ల విషయంలో తప్పుడు ప్రచారం చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి.. తన మాటలు వెనక్కి తీసుకొని క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు చేస్తున్న తప్పుడు ప్రచారాలను తెలంగాణ ప్రజలు నమ్మకూడదని కోరుతున్నానన్నారు.

## 'తండేల్' మూవీకి భారీ డిజిటల్ డీల్

హీరో నాగ చైతన్య సినిమాలు మీడియం రేంజ్ బిజినెస్ చేస్తుంటాయి. కానీ ఆయన కొత్త సినిమా తండేల్ ఈ విషయంలో మరో అడుగు ముందుకు వేసినట్లు తెలుస్తోంది. తండేల్ సినిమా ఓటీటీ రైట్స్ నాగ చైతన్య కెరీర్ లోనే అధిక ధర పలికాయి. నెట్ ఫ్లిక్స్ ఈ సినిమా స్ట్రీమింగ్ రైట్స్ ను దాదాపు 40 కోట్ల రూపాయలు తీసుకున్నట్లు టాక్ వినిపిస్తోంది. నాగ చైతన్య సినిమా ఓటీటీ రైట్స్ కోసం ఇంత భారీ ధర పలకడం ఇదే మొదటిసారి. తండేల్ సినిమా మీదున్న క్రేజ్ ను ఈ ప్రైస్ చూపిస్తోంది. తండేల్ సినిమాను పాన్ ఇండియా స్థాయిలో రిలీజ్ చేయబోతున్నారు. నాగ చైతన్య సరసన సాయి పల్లవి హీరోయిన్ గా నటిస్తోంది. చందూ మొండేటి దర్శకత్వం వహిస్తున్నారు. గీతా ఆర్ట్స్ సంస్థ నిర్మిస్తోంది. త్వరలో తండేల్ రిలీజ్ డేట్ అనౌన్స్ చేయబోతున్నారు.



## బీఆర్ఎస్ పాలనలో జోకర్‌గాళ్ళు, బ్రోకర్‌గాళ్ళు

మొదటిపేజీ తరువాయి..

ట్యాపింగ్‌పై విచారణ కొనసాగుతోందన్నారు. చేర్యాల ప్రజలు డివిజన్ స్థాయి పనులకు పలు దిక్కులకు వెళ్లడం వల్ల ఇక్కడి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ అవినీతిలో హరీష్ రావు జైలుకు వెళ్లడం ఖాయమన్నారు.



తెలంగాణ రాష్ట్ర సాధనలో సోనియాగాంధీని ఒప్పించి తెచ్చిన దానిలో తన పాత్ర ఉందని తెలిపారు. కాంగ్రెస్ ఇచ్చిన ప్రతి హామీని 100? అమలు చేయడం కోసం రేవంత్ రెడ్డితో పాటు మంత్రులు కృషి చేస్తున్నారన్నారు. రేషన్ కార్డులు,పెన్షన్లు ఖచ్చితంగా అమలు చేస్తామన్నారు. గతంలో ఎంపీగా ఉన్న రోజుల్లో ప్రతి గ్రామానికి మంచినీళ్ల కోసం బోరులు వేయడం జరిగిందని.. అలాగే వృద్ధులకు ఉచిత అనాథ ఆశ్రమం నిర్మించానని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తెలిపారు.

## నేడు తెలంగాణ పదో తరగతి ఫలితాలు

మొదటిపేజీ తరువాయి..

కార్యాలయంలో సెక్రటరీ బుర్రా వెంకటేశం టెన్త్ ఫలితాలను విడుదల చేయనున్నారు. ఈ మేరకు ఇప్పటికే విద్యాశాఖ ప్రకటన కూడా వెలువరించింది. టెన్త్ ఫలితాల ప్రకటన అనంతరం టీవీ9 తెలుగు అధికారిక వెబ్‌సైట్‌లో ఫలితాలను నేరుగా ఒక్క క్లిక్‌తో చెక్ చేసుకోవచ్చు. కాగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 2023-24 విద్యా సంవత్సరానికి గానూ మార్చి 18 నుంచి ఏప్రిల్ 2వ తేదీ వరకు 2,676 పరీక్ష కేంద్రాలలో పదో తరగతి పరీక్షలు నిర్వహించిన సంగతి తెలిసిందే. ఈ పరీక్షలకు దాదాపు 5 లక్షలకు మందికి పైగా విద్యార్థులు హాజరయ్యారు. ఓ వైపు పరీక్షలు జరుగుతుండగానే మూల్యాంకన ప్రక్రియ కూడా ప్రారంభించగా.. ఏప్రిల్ 20 నాటికి మూల్యాంకన ప్రక్రియ కూడా పూర్తి చేశారు. పది రోజుల్లో రోజుల్లో డీ కోడింగ్ ప్రక్రియ పూర్తి చేసిన బోర్డు.. ఎలాంటి సాంకేతిక సమస్యలు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ ఏడాది రాష్ట్రవ్యాప్తంగారాష్ట్ర వ్యాప్తంగా 5,08,385 మంది విద్యార్థులు పదోతరగతి పరీక్షలకు హాజరయ్యారు. మే నెలలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఈ ఏడాది తెలుగు రాష్ట్రాల్లో పదో తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలను ముందుగానే నిర్వహించి, మూల్యాంకనం కూడా త్వరితగతిగానే పూర్తి చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పటికే ఇంటర్, టెన్త్ పరీక్షల ఫలితాలు వెలువరించిన సంగతి తెలిసిందే. ఇక తెలంగాణలోనూ ఇప్పటికే ఇంటర్మీడియట్ ఫలితాలు ప్రకటించిన విద్యాశాఖ మంగళవారం పదో తరగతి ఫలితాలను కూడా ప్రకటించనుంది.

## తెలంగాణలో మెజార్టీ సీట్లు బిజెపివే

మొదటిపేజీ తరువాయి..

తమిళనాడుకు చెందిన పలువురు బీజేపీ నేతలు వచ్చారు. తెలంగాణలో 10 రోజుల పాటు బీజేపీ అభ్యర్థుల తరపున ప్రచారం చేయనున్నారు తమిళి సై. తెలంగాణ గవర్నర్ కు రాజీనామా చేసిన తమిళి సై తమిళనాడులోని చెన్నై (దక్షిణ) లోక్‌సభ నియోజకవర్గం నుంచి బిజెపి అభ్యర్థిగా తమిళిసై పోటీ చేశారు. దీనికి మొదటి దశలోనే పోలింగ్ జరిగింది. దీంతో తెలంగాణలో బీజేపీ తరపున ప్రచారం చేయడానికి వచ్చారు.

## బాలీవుడ్ స్టార్స్ తో ఎన్టీఆర్ వీకెండ్ పార్టీ

హీరో ఎన్టీఆర్ ప్రస్తుతం బాలీవుడ్ మూవీ వార్ 2 షూటింగ్ కోసం ముంబైలో ఉన్నారు. నిన్న ఆయన పలువురు బాలీవుడ్ స్టార్స్ తో కలిసి వీకెండ్ పార్టీలో పాల్గొన్నారు. బాంద్రాలోని ఓ రెస్టారెంట్ లో జరిగిన ఈ పార్టీకి హీరోలు హృతిక్ రోషన్, రణ్ బీర్ కపూర్, దర్శక నిర్మాత కరణ్ జోహార్ తదితరులు హాజరయ్యారు. ఎన్టీఆర్ తన సతీమణి ప్రణతితో కలిసి ఈ పార్టీలో పాల్గొన్నాడు. ఈ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. ఎన్టీఆర్ తో ఫొటో కోసం రెస్టారెంట్ దగ్గర ఫ్యాన్స్ సందడి చేశారు. యష్ రాజ్ ఫిలింస్ స్పై యూనివర్స్ లో భాగంగా రూపొందుతున్న వార్ 2 సినిమాను దర్శకుడు అయాన్ ముఖర్జీ తెరకెక్కిస్తున్నారు. వచ్చే ఏడాది ఆగస్టు 15న ఈ సినిమా థియేటర్స్ లోకి రానుంది.





## మా ఊరి పొలిమేర 2" మూవీకి అరుదైన గౌరవం

టాలీవుడ్ లో సక్సెస్ ఫుల్ ఫిలిం సిరీస్ గా ప్రేక్షకుల్ని ఆకట్టుకుంది మా ఊరి పొలిమేర. ఈ సిరీస్ లో వచ్చిన రెండు సినిమాలు హిట్ అయ్యాయి. 2023 నవంబర్ 3న ప్రేక్షకుల ముందుకొచ్చిన మా ఊరి పొలిమేర 2 సస్పెన్స్ థ్రిల్లర్ కథతో ప్రేక్షకుల్ని ఆకట్టుకుంది. ఈ సినిమాను వంశీ నందిపాటి డిస్ట్రిబ్యూట్ చేశారు. ఇప్పుడీ సినిమా అరుదైన గౌరవాన్ని సొంతం చేసుకుంది. ప్రతిష్టాత్మక దాదా సాహెబ్ ఫాల్కే ఫిలిం ఫెస్టివల్ 2024లో మా ఊరి పొలిమేర 2 అఫీషియల్ సెలక్షన్ అయ్యింది. ఇవాళ మంగళవారం ఢిల్లీలో ఈ ఈవెంట్ ఘనంగా జరగనుంది. మా ఊరి పొలిమేర 2 సినిమాను గౌరు గణబాబు సమర్పణలో శ్రీ కృష్ణ క్రియేషన్స్ బ్యానర్పై గౌరీ కృష్ణ నిర్మించారు. ఈ సినిమాకు డాక్టర్ అనిల్ విశ్వనాథ్ దర్శకత్వం వహించారు. సత్యం రాజేష్, బాలాదిత్య, కామాక్షి భాస్కర్ల, గెటప్ శ్రీను, రవి వర్మ, రాకేందు మౌళి, చిత్రం శ్రీను, సాహిత్య దాసరి ప్రధాన పాత్రల్లో నటించారు. ఊహించని ట్విస్టులతో ప్రేక్షకుల్ని ఆకట్టుకున్న ఈ సినిమా థియేటర్స్ లో మంచి కలెక్షన్స్ సాధించడమే కాదు ఆహా ఓటీటీలో స్ట్రీమింగ్ అవుతూ అక్కడ కూడా ఆదరణ పొందింది.

## బిజీగా ఉన్నా, విచారణకు రాలేను

మహాదేవ్ బెట్టింగ్ యాప్ కేసులో ఇరుక్కున్న స్టార్ హీరోయిన్ తమన్నా మహారాష్ట్ర సైబర్ క్రైమ్ పోలీసుల విచారణకు హాజరుకాలేదు. ఇవాళ ఆమె పోలీసుల విచారణకు వెళ్లాల్సిఉ ఒడగా%ొ%తాను ముందుగా చేసుకున్న ఇతర షెడ్యూల్స్ వల్ల ఇన్వెస్టిగేషన్ కు రాలేకపోతున్నట్లు సమాచారం అందించారు. ఈ విచారణకు హాజరయ్యేందుకు తనకు మరో డేట్ కేటాయించాలని ఆమె మహారాష్ట్ర సైబర్ క్రైమ్ పోలీసులను కోరారు. గతేడాది ఐపీఎల్ మ్యాచ్ లను ఫెయిర్ ప్లే యాప్ లో చూడాలంటూ సంజయ్ దత్ లాంటి ఇతర స్టార్స్ తో తమన్నా కూడా ప్రచారం చేసింది. ఈ ఐపీఎల్ మ్యాచ్ ల ప్రసార హక్కులు తమ వద్ద ఉన్నాయని, ఫెయిర్ ప్లే యాప్ ఎలా ప్రసారం చేస్తుందంటూ వయోకామ్ సంస్థ మహారాష్ట్ర సైబర్ క్రైమ్ లో ఫిర్యాదు చేసింది. దీంతో ఈ యాప్ కోసం ప్రచారం చేసిన నటీనటులందరికీ నోటీసులు ఇచ్చారు మహారాష్ట్ర సైబర్ క్రైమ్ పోలీసులు. ఈ కేసులో బాలీవుడ్ నటుడు సాహిల్ ఖాన్ ను పోలీసులు అరెస్ట్ చేశారు.



### మే 31న "గం..గం..గణేశా" విడుదల

"బేబి" వంటి సూపర్ హిట్ తర్వాత యంగ్ హీరో ఆనంద్ దేవరకొండ ప్రేక్షకుల ముందుకొస్తున్న సినిమా "గం..గం..గణేశా". ఈ సినిమాను హై-లైఫ్ ఎంటర్ టైన్ మెంట్ పతాకంపై కేదార్ సెలగంశెట్టి, వంశీ కారుమంచి నిర్మిస్తున్నారు. ఉదయ్ శెట్టి ఈ చిత్రంతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఆనంద్ దేవరకొండ తన కెరీర్ లో చేస్తున్న ఫస్ట్ యాక్షన్ మూవీ ఇది కావడం విశేషం. ఇవాళ ఈ సినిమా రిలీజ్ డేట్ ను అఫీషియల్ గా అనౌన్స్ చేశారు మేకర్స్. మే 31న "గం..గం..గణేశా" సినిమాను గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు తీసుకొస్తున్నట్లు వెల్లడించారు. "గం..గం..గణేశా" రిలీజ్ డేట్ అనౌన్స్ మెంట్ సందర్భంగా రిలీజ్ చేసిన పోస్టర్ ఆసక్తికరంగా ఉంది. కొండ అంచున నిలబడి ఉన్న హీరో ఆనంద్ గన్ ఫైర్ చేసినప్పుడు ఆ గన్ నుంచి గులాబి రేకలు వస్తున్నట్లు పోస్టర్ డిజైన్ చేశారు.



## చరణ్ సినిమాలో "యానిమల్" విలన్

యానిమల్ సినిమాలో విలన్ గా పేరు తెచ్చుకున్న బాబీ డియోల్ కు టాలీవుడ్ గ్రాండ్ వెల్కమ్ చెబుతోంది. ఇప్పటికే ఈ నటుడు బాలకృష్ణ, డైరెక్టర్ బాబీ సినిమాలో విలన్ గా నటిస్తున్నారు. రీసెంట్ గా ఈ సినిమా సెట్ లో జాయిన్ అయ్యారు. బాబీ డియోల్ మరో క్రేజీ ప్రాజెక్ట్ దక్కించుకున్నట్లు తెలుస్తోంది. రామ్ చరణ్ హీరోగా నటిస్తున్న కొత్త సినిమాలో ఆయనను ఓ కీ రోల్ కోసం సెలెక్ట్ చేశారట. బుచ్చిబాబు దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాకు ఆర్ సీ 16 వర్కింగ్ టైటిల్ తో ప్రీ ప్రొడక్షన్ చేస్తున్నారు. ఈ సినిమాలో బాబీ డియోల్ రామ్ చరణ్ కు సపోర్ట్ గా నిలబడే క్యారెక్టర్ లో కనిపించనున్నారు. విలేజ్ బ్యాక్ డ్రాప్ స్పోర్ట్స్ డ్రామాగా ఈ సినిమా తెరకెక్కనుంది. జాన్వీ కపూర్ హీరోయిన్ గా నటిస్తున్న ఆర్ సీ 16 సినిమాను వృద్ధి సినిమాస్, మైత్రీ మూవీ మేకర్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. త్వరలోనే ఈ సినిమా సెట్స్ మీదకు వెళ్లనుంది.





### "రాజా సాబ్" సాంగ్ షూటింగ్ లో ప్రభాస్

రెబల్ స్టార్ ప్రభాస్ బ్యాక్ టు బ్యాక్ యాక్షన్ మూవీస్ చేస్తున్నారు. ఆయనను డార్లింగ్ క్యారెక్టర్ లో, వింటేజ్ లుక్ లో చూడాలని ఫ్యాన్స్ కోరుకుంటున్నారు. రాజా సాబ్ తో ఇలాంటి ప్రయత్నమే చేస్తున్నారు దర్శకుడు మారుతి. హారర్ థ్రిల్లర్ గా తెరకెక్కుతున్న ఈ సినిమాలో ప్రభాస్ రొమాంటిక్ గా చూపించబోతున్నారు మారుతి. ఈ సినిమాలో ముగ్గురు హీరోయిన్స్ ఉండటమే ఇందుకు బెస్ట్ ఎగ్జాంపుల్. రీసెంట్ గా రాజా సాబ్ సినిమా కోసం ప్రభాస్ తో ముగ్గురు హీరోయిన్స్ కలిసి స్టెప్పులేసిన పాటను షూట్ బిగిన్ చేశారట. ఈ పాటలో ప్రభాస్ తో రిద్ధి కుమార్, నిధి అగర్వాల్, మాళవిక మోహనన్ కనిపించనున్నారు. యాక్షన్ సినిమాలు చేస్తుండటంతో ప్రభాస్ డ్యాన్సులను ప్రేక్షకులు మిస్ అవుతూ వచ్చారు. ఈ లోటును రాజా సాబ్ తీర్చనుంది. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ సంస్థ నిర్మిస్తున్న ఈ సినిమా నెక్ట్ ఇయర్ రిలీజ్ కు రాబోతోంది.



## బాయ్ ఫ్రెండ్ తో కటీఫ్ ?

స్టార్ హీరోయిన్ శృతి హాసన్ తన బాయ్ ఫ్రెండ్ కు కటీఫ్ చెప్పిందనే రూమర్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఆమె కొన్నేళ్లుగా శంతను హజారిక అనే మ్యూజిషియన్, సింగర్ తో డేటింగ్ చేస్తోంది. అతనితో తన రిలేషన్ ను దాచే ప్రయత్నం ఏ రోజూ చేయలేదు శృతి. కలిసి వెళ్లిన టూర్స్, గదిలో ఉన్న సెల్ఫీలు కూడా సోషల్ మీడియాలో పోస్ట్ చేసేది. వీళ్లు త్వరలో పెళ్లి చేసుకుంటారనే వార్తలూ వచ్చాయి. ఇటీవల శంతనుతో శృతికి విబేధాలు వచ్చాయని, వీళ్లిద్దరు విడిపోయారని టాక్ వినిపిస్తోంది. శృతి హాసన్ సిద్ధార్థ్ తో డేటింగ్ చేసింది. ఆ తర్వాత మైఖేల్ కోర్సలే అనే విదేశీ సింగర్ తోనూ ఆమె రిలేషన్ షిప్ లో ఉంది. మైఖేల్ కోర్సలేతో కొన్నేళ్ల పాటు కలిసే ఉంది శృతి హాసన్. ఇప్పుడు ఆమె మార్చిన బాయ్ ఫ్రెండ్ అఫీషియల్ గా రెండో వాడు అనుకోవచ్చు. త్వరలో సలార్ 2 సెట్స్ లో జాయిన్ కానుంది శృతి.

## జహీరాబాద్ ఎంపీ అభ్యర్థి సురేష్ షేట్కార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి

### రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ



**కామారెడ్డి జిల్లా దోమకొండ , 29 ఏప్రిల్ (ప్రజా జ్యోతి ) .** త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో జహీరాబాద్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి సురేష్ షేట్కార్ ను భారీ ఓట్ల మెజార్టీతో గెలిపించాలని ఎస్సీ ఎస్టీ బిసి మైనారిటీ సంక్షేమ శాఖ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ అన్నారు. సోమవారం కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలోని స్థానిక వనదుర్గ పెద్దమ్మ తల్లి ఆలయంలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు, ఎంపీ అభ్యర్థి సురేష్ షేట్కార్ లు పాల్గొని మాట్లాడారు. మండలానికి చెందిన వివిధ పార్టీలకు చెందిన 300 మంది నాయకులు మహమ్మద్ షబ్బీర్ అలీ ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు ఎంపీ అభ్యర్థి సురేష్ శేట్కార్ లు వారికి కండువాలు క ప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రాష్ట్ర సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ మాట్లాడుతూ: మిగులు రాష్ట్రంగా ఉన్న తెలంగాణ రాష్ట్రంలో 8 లక్షల కోట్ల అప్పుల తెలంగాణగా మార్చిన ఘనత టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర మాజీ సీఎం చంద్రశేఖర రావు అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కామారెడ్డి నుంచి పోటీ చేసిన రాష్ట్ర సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి కామారెడ్డి నియోజకవర్గం పై అభిమానం ఉందని తెలిపారు. ప్రస్తుతం జహీరాబాద్ పార్లమెంటు స్థానాన్ని భారీ మెజార్టీతో గెలిపించి రేవంత్ రెడ్డి ఓటమి ప్రతీకారం తీర్చుకుందాం అన్నారు . రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 90 రోజుల్లోనే ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారంటీలలో ఐదు గ్యారంటీలను పూర్తి చేసామని తెలిపారు. ముఖ్యంగా వచ్చే ఆగస్టు 15 తారీఖు నాడు రైతన్నలకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యంతో ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు 21 22 పనులు పట్టించుకోకపోవడంతో కాళేశ్వరం పేరుతో గజ్వేల్, సిరిసిల్ల, సిద్దిపేటకు నీళ్లు మళ్లించిన ఘనత మాజీ సీఎం కేసీఆర్ అన్నారు. కవిత తీహార్ జైలుకు వెళ్లిందని త్వరలో కల్వకుంట కుటుంబం జైలుకెళ్తుందని తెలిపారు. కామారెడ్డి నియోజకవర్గంను పట్టించుకోని మాజీ సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని పూర్తిగా తాగుబోతు తెలంగాణగా మార్చిన ఘనత కేసిఆర్ కు దక్కుతుందన్నారు. బీబీపాటిల్ అంటే బిజినెస్ బ్రోకర్ పాటిల్ మాత్రమే రాజకీయాలకు మాత్రం ఏమాత్రం పనికిరాడు అని తెలిపారు. పాటిల్ కు ఓట్లు అడిగే నైతిక హక్కు లేదన్నారు. ప్రతి ఒక్క కార్యకర్త సైనికుల పనిచేసే కాంగ్రెస్ పార్టీకి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. కాంగ్రెస్ ప్రజాపాలనతో మార్పు మొదలైందని, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ రిజర్వేషన్లు రద్దు చేయాలన్న బిజెపి విధానం పై బిఆర్ఎస్ వైఖరి ఏమిటో తెలిపారు అన్నారు . ఆ విధానమును కేసీఆర్ వ్యతిరేకిస్తే మోడీకి వ్యతిరేకంగా ఆయన కార్యాచరణ ఏంటో ప్రశ్నించారు . మోడీ పాలనలో దేశం వికసిత భారత్ కాలేదు . ఆర్థిక ఆకలి భారత్ కొలువుల భారత్ కాదు నిరుద్యోగ వికసిత్ గా మారిందన్నారు . పదేళ్ల మోడీ పాలనలో వందేళ్ల విధ్వంసం జరిగిందని అందుకే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పార్లమెంటుకు ఆశీర్వదిస్తే కామారెడ్డి నియోజకవర్గానికి తాగునీరు సాగునీరు తెప్పిస్తామన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రాణహిత చేవెళ్ల పథకం నిలిచిపోయిందని లేకుంటే కామారెడ్డిలో మూడు లక్షల ఎకరాలకు సాగునీలు వచ్చేయమన్నారు రేషన్ కార్డు సరుకులు అందజేశామని ఇప్పుడు కూడా ఇస్తామని తెలిపారు . అన్ని వర్గాలకు కార్పొరేషన్ల ద్వారా ఉపాధి కోసం నిధులు మంజూరు చేస్తామని తెలిపారు. ధరణి ద్వార కోల్పోయిన భూములను కాపాడ తామని కాంగ్రెస్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు బిజెపి పాలిత రాష్ట్రాల్లో ఎక్కడైనా అమలు చేస్తుందా ?అని ప్రశ్నించారు . జహీరాబాద్ ఎంపీ అభ్యర్థి సురేష్ గారు మాట్లాడుతూ: బీబీపాటిల్ పదేళ్ల పాలనలో ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉందన్నారు. దేశభద్రత కోసం ఇందిరా గాంధీ చైనా పాకిస్తాన్ పై యుద్ధం చేసిందని గుర్తు చేశారు. అందుకే త్యాగాల చరిత్ర ఉన్న కాంగ్రెస్ పార్టీ సొంతమన్నారు. ఇందిరమ్మ రాజ్యం రావాలంటే అందరికీ సుపరిపాలన కావాలంటే కాంగ్రెస్ పార్టీ చేతు గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో తనని గెలిపించాలని కోరారు .తెలంగాణ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో జహీరాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని భారీ ఓట్ల మెజార్టీతో గెలిపిస్తామని పార్టీలో చేరిన నాయకులు తెలిపారు . ఈ కార్యక్రమంలో జడ్పిటిసి తీగల తిరుమల గౌడ్, మాజీ ఎంపీపీ కోట సదానంద, వైస్ ఎం పీపీ పుట్ట బాపూరెడ్డి, సి డి సి మాజీ చైర్మన్ ఐరేనీ నరసయ్య, సొసైటీ మాజీ చైర్మెన్, రైతుబంధు మాజీ అధ్యక్షులు రావులపల్లి నర్సారెడ్డి, దోమకొండ తాజా మాజీ సర్పంచ్ నల్లపు అంజలి శ్రీనివాస్, ఆండెం శంకర్ రెడ్డి, జిల్లా డీసీసీ సెక్రెటరీ తాటిపల్లి శ్రీకాంత్, సంతోష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సామాన్య ప్రజలకు పోలిసులు అండగా నిలవాలి: ఎస్పీ హర్షవర్ధన్



**మహబూబ్ నగర్ ఏప్రిల్ 29 ( ప్రజా జ్యోతి బ్యూరో )** సామాన్య ప్రజలకు పోలిసులు అండగానిలిచి వారి ఫిర్యాదులకు తక్షణమే స్పందించి తగిన చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ అన్నారు. సోమవారం జిల్లా పోలీసు కార్యలములో ప్రజా పిర్యాదులలో భాగంగా, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి పిర్యాదుదారులు హాజరై సమస్యలను ఎస్పీకి పిర్యాదు చేసి తమ అర్జిలను సమర్పించారు, వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి ఫిర్యదు దారులకు సత్వరమే న్యాయం చేయాలని ఆదేశించారు. సోమ వారం 12 దరఖాస్తులు స్వీకరించారు.సామాన్య ప్రజలకు పోలీసు అండగా ఉండాలని వారితో స్నేహబావంగా మేసులు కోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రాములు పాల్గొన్నారు.

## త్రాగునీటి సరఫరాకు ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలి

### - జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్









**రంగారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 29** త్రాగునీటి సరఫరాకు ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవలసిందిగా జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మిషన్ భగీరథ ఇంజనీరింగ్ అధికారులకు, ఎంపిడిఓ లకు సూచించారు. సోమవారం కలెక్టరేట్ నుండి ఇంజనీరింగ్ అధికారులు, ఎంపిడిఓలు, ఎంపీఓలతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో మంచినీటి సరఫరా, అమ్మ ఆదర్శ పాఠశాలల క్రింద త్రాగునీటి సరఫరా, విద్యుత్, టాయిలెట్స్, చిన్న చిన్న మరమ్మతులు చేపట్టుట అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా త్రాగునీటి సరఫరాను సమీక్షిస్తూ ఎస్.ఆర్.ఎస్.పి లో నీటి లభ్యత ఉన్నదని, బల్క్ గా నీటి సరఫరా కు ఎటువంటి ఇబ్బంది లేదని స్పష్టం చేశారు. గ్రామాలలో నీటి ఎద్దడి తలెత్తకుండా పైప్ లైన్ ల లీకేజి అరికట్టాలని, అవసరం మేర నూతన పైప్ లైన్ లు, ట్యాంకుల నిర్మాణం, నీటి కుళాయిల కనెక్షన్లు, నూతన బోర్ వెల్స్ ఏర్పాటు, పంపుసెట్ల మరమ్మతులు, రిప్లేసెమెంట్ వంటివి శీఘ్రగతిన చేపట్టాలన్నారు. ఎంపిడిఓలు క్షేత్ర స్థాయిలో గ్రామాలకు వెళ్లి పైప్ లైన్ లు సరిగ్గా ఉన్నాయా, పగిలిపోయి నీరు కలుషితమవుచున్నదా,నీరు సక్రమంగా సరఫరా అవుచున్నదా, ట్యాంకులు శు భ్రంగా ఉన్నాయా వంటి పరిస్థితులను అధ్యయనం చేసి నీటి కొరత లేకుండా చూడాలన్నారు. జిల్లాలో ఎస్.డి.ఎఫ్. క్రింద బోరుబావులు, పంపుసెట్లు ,పైప్ లైన్ల నిర్మాణం వంటి 257 పనులు చేపట్టగా ఇప్పటికే 211 పనులు పూర్తి చేయడం పట్ల ఇంజనీరింగ్ అధికారులను అభినందిస్తూ మిగిలిన 46 పనులను కూడా మూడు రోజులలోగా పూర్తి చేయవలసినదిగా సూచించారు. నీటిని పొదుపుగా వాడుకోవలసిన ఆవశ్యకత కలదని దీనిపై ప్రజలలో అవగాహన కలిగించాలన్నారు. రైతులు కూడా వరికి బదులు ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి పెట్టాలని, పంట పొలాలలో 8 %ఇ% 8 సైజ్ లో పాంపాండ్స్ ఏర్పాటు చేసుకొని గట్టు వెంట టేకు చెట్లు పెట్టు కోవడం, చేప పిల్లల పెంపకం వంటివి చేపట్టడం వల్ల అటు ఆదాయంతో పాటు భూగర్భ జలాలు పెరిగే అవకాశముందని అన్నారు. గ్రామాలలో జాబ్ కార్డు కలిగిన రైతు వారీగా వివరాలు సేకరించి ఈ విషయంపై వారిని చైతన్యవంతులను చేయాలనీ సూచించారు. ఉపాధి హామీ కూలీలకు వడదెబ్బ తగలకుండా నీడ , మంచినీరు, ఓ.ఆర్.ఎస్. ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల క్రింద చేపట్టవలసిన పనుల గురించి సమీక్షిస్తూ జిల్లాలో వేయి పాఠశాలలో వివిధ పనులు చేపట్టుటకు 10 కోట్ల నిధులు అందుబాటులో ఉన్నాయని అన్నారు. కాగా ఇప్పటి వరకు 196 పాఠశాలలో చేపట్టవలసిన పనులపై అంచానాలు రూపొందించి 25 శాతం అడ్వాన్స్ గా 87 లక్షలు అందించామని పనులు కొనసాగుతున్నాయన్నారు. మిగిలిన పాఠశాలలో కూడా చేపట్టవలసిన పనులకు ఖచ్చితమైన అంచనాలు రూపొందించి బుధవారం లోగా నివేదికలు అందిస్తే 25 శాతం డబ్బులు విడుదలే చేస్తామని, పాఠశాలలు తెరిచేలోగా మంచినీరు, విద్యుత్, టాయిలెట్స్, స్లాబ్, ఫ్లోరింగ్ , కిటికీలు, తలుపులు వంటి చిన్న చిన్న మరమ్మతు పనులుచేపట్టి అన్ని పూర్తిచేయాలన్నారు. ప్రధానంగా లోక సభ ఎన్నికల దృష్ట్యా పాఠశాలలో పోలింగ్ బూత్ లు ఏర్పాటు చేసే పాఠశాలలో తక్షణమే లైట్, ఫ్యాన్ ఉండే విధంగా విద్యుత్ పనులు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్ డి ఓ చందర్ నాయక్, డిపిఓ శ్రీనివాస్, డీఈఓ రాజు, మిషన్ భగీరథ ఈఈ రమేష్, ఇంజనీరింగ్ అధికారులు, ఎంపిడిఓలు, ఎంపిపిలు తదితరులు పాల్గొన్నారు.

## ఆగస్టు 15లోపు రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తాం..!

### - కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి సురేష్ శెట్కర్ ఆశీర్వదించండి

### - బైక్ ర్యాలీలో ఎమ్మెల్యే మదన్ మోహన్



**ఎల్లారెడ్డి ఏప్రిల్ 29 (ప్రజాజ్యోతి)** రైతులకు మహిళలకు అన్ని వర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని ఆగస్టు 15 లోపు రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ అన్నారు. జహీరాబాద్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి సురేష్ శేట్కర్ కు గెలిపించాలని కోరుతూ మద్దతుగా సోమవారం ఎల్లారెడ్డి మండలంలోని లక్ష్మాపూర్ గ్రామ పరిధిలోని పల్లి కుర్దు నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి భారీ ఎత్తున ర్యాలీ ప్రారంభించారు. లక్ష్మాపూర్, హాజీపూర్ తండా ,అడవి లింగాల్, కొక్కొండ, గండిమాసాని పేట్ తదితర గ్రామాలలో భారీ సంఖ్యలో బైక్ ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ఇప్పటికే ఐదు గ్రానైట్లను అమలు చేశామని మహిళలకు పెద్దపీట విషయమన్నారు. ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం, కరెంట్ జీరో బిల్లు, 500కే గ్యాస్ సిలిండర్, ఆరోగ్యశ్రీ పరిమితి 10 లక్షలు పెంపు చేయడం జరిగిందన్నారు. 10 సంవత్సరాలలో జహీరాబాద్ పార్లమెంట్ ఎంపీగా ఉన్న బీబీ పార్టీ ఎల్లారెడ్డి నియోజకవర్గానికి చేసింది ఏమి లేదన్నారు. ప్రజలకు ఈ చేసిందు ప్రతి ఇంటికి తెలపాలన్నారు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రవేశపెట్టిన గరంట్లతో పేద ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు కాంగ్రెస్ పార్టీకి శ్రీరామరక్షగా పనిచేసే చేయాలన్నారు. మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చేతు గుర్తుకు ఓటు వేసి సురేష్ షెట్కర్ భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కురుమ సాయిబాబా, జడ్పిటిసి ఉష గౌడ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వినోద్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు సంతోష్ నాయక్, వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# నమ్మించి గొంతు కోసింది కాంగ్రెస్ పార్టీ

– మాజీ జెడ్పిటిసి రాజేశ్వరరావు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ప్రజా జ్యోతి ఏప్రిల్ 29** సదాశివనగర్ మండలం వజ్జపల్లి గ్రామంలో ప్రచారానికి వెళ్లిన టిఆర్ఎస్ నాయకులకు కొందరు గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు సోమవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా వజ్జపల్లి యాచారం ఉత్తునూర్ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా మండల స్థాయి బారాస నాయకులను చూసిన గ్రామస్తులు దగ్గరకు వచ్చి మొన్నటి ఎన్నికల్లో మోసపోయామని ఆవేదన వ్యక్తం చేశారు గతంలో కేసీఆర్ అరచేతిలో బెల్లం పెడితే ఎంతోకొంత తిన్నామని కానీ రేవంత్ రెడ్డి మోచేతికి బెల్లం పెట్టారని అది అందరి తాము నాక లేక అయోమయంలో పడ్డామని ఆవేదన చెందారు కెసిఆర్ పాలన్నీ బాగుందని జరిగిన తప్పును తెలుసుకుందామన్నారు. ఇక బారాస కారు గుర్తుకే ఓటేస్తామన్నారు ముసలోనికే కాదు ముసలి దానికి పింఛన్ ఇస్తానన్న రేవంత్ ఆ మాటనే మరిచిపోయాడన్నారు. ఇంతవరకు రైతుబంధు రాలే కళ్యాణ లక్ష్మికి తులం బంగారం రాలేదు 4000 కి ఇచ్చిన రాలే రెండు లక్షల రుణమాఫీ రాలే ఇలాంటి హామీని అమలు చేయలేదని మరి ఆవేదన వ్యక్తం చేశారు తెలంగాణ కోసం కష్టపడేది కేసీఆర్ అని ఈ ప్రాంత ప్రజల కష్టాలు తెలిసిన ఉద్యమ నాయకుడని ఇకనైనా ఆలోచించి ఓటు వేయాలని మాజీ జెడ్పిటిసి పడిగేల రాజేశ్వరరావు అన్నారుఅనంతరం యాచారం గ్రామంలో ఉపాధి హామీ పనులు చేస్తున్న గిరిజనుల వద్దకు వెళ్లగా వారు కేసీఆర్ కు మోసం చేశామని ఇక తాము వాస్తవం తెలుసుకున్నామని ఏనాటికైనా బారాసానే తమకు రక్షణ కల్పిస్తుందని గిరిజన మహిళలు వివరించారు అత్తకు పింఛన్ వస్తుంది ఇక కోడండ్లు కు ఆందోళన చందవద్దని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే18 ఏళ్లు నిండిన ప్రతి మహిళకు నేలకు 2500 రూపాయలు ఇస్తామన్న కాంగ్రెస్ పార్టీ హామీ గంగలో కలిసిందని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా గిరిజన నాయకుడు శీను నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మోసపూరిత వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిందని ఇకనైనా వాస్తవాలు తెలుసుకొని బారాసాను ఆదరించాలని కోరారు కాంగ్రెస్ కావాలి మార్పు రావాలి అనే మాటకు విని తాము మోసపోయామని కాంగ్రెస్ పార్టీ కడుపేదల కష్టాలు తీర్చేది కాదని ఇప్పుడిప్పుడే తెలుస్తుంది అన్నారు ఇకపై తమ నిర్ణయం మాకు మేలు చేసిన పార్టీని మర్చిపోలేమన్నారు మీరు ఎండలకు తిరగద్దని తాము కారు గుర్తుకు ఓటు వేయాలని ఏనాడో నిర్ణయించుకున్నామని గిరిజనులు వివరించారు ఈ కార్యక్రమంలో బారాస మండల అధ్యక్షుడు మహేందర్ రెడ్డి మాజీ జెడ్పిటిసి పడిగేల రాజేశ్వరరావు సీనియర్ నాయకులు శీను నాయక్ బద్దం శ్రీనివాస్ రెడ్డి రమేష్ సాయ గౌడ్ లచ్చిరాం నాయక్ చక్రు నాయక్ మాజీ సర్పంచ్ లతా రమేష్ పాటు గిరిజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బీరప్ప దయతో అందరూ చల్లగా ఉండాలి

– ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి





**తొగుట ఏప్రిల్29 (ప్రజా జ్యోతి):** స్వరాష్ట్రంలోనే మన గుళ్లకు, దేవుళ్ళకు, ఆదరణ లభిస్తుందని దుబ్బాక ఎమ్మెల్యే, జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొత్త ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని ఎల్లారెడ్డిపేటలో జరుగుతున్న బీరప్ప ఉత్సవాలలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. బీరప్ప దయతో తెలంగాణ ప్రజలు చల్లగా ఉండాలని కోరుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సమైక్యాంధ్ర పాలనలో తెలంగాణలో దేవాలయాల అభివృద్ధి పై శీత కన్ను వేయడం జరిగిందన్నారు. మాజీ సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో దేవాలయాల అభివృద్ధి చేపట్టడం జరిగిందన్నారు. మన కొమురవెల్లి మల్లన్న పేర కేసీఆర్ మల్లన్న సాగర్ ప్రాజెక్టు నిర్మించడం జరిగిందన్నారు. అభివృద్ధిలో దేశంలో ఎక్కడా లేని విధంగా నూతన పంచాయతీ రాజ్ చట్టం తీసుకువొచ్చిన కేసీఆర్ వాటికి ప్రత్యేక నిధులు కేటాయించి వాటి బలోపేతం కోసం కృషి చేయడం జరిగిందన్నారు. సాగునీటి ప్రాజెక్టులు, మిషన్ కాకతీయ ద్వారా చెరువు కుంటలను అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. సాగునీటి సౌకర్యం, 24గంటల కరెంట్, రైతు బంధు, రైతు బీమా పథకాలతో గ్రామాల్లో పచ్చని పంట పొలాలతో ఆరోగ్యకరమైన వాతావరణం ఏర్పడిందన్నారు. ఏ గ్రామంలో చూసినా గ్రామ దేవతల పండుగలతో కళలాడుతుందన్నారు. నాడు కేసీఆర్ చేపడుతున్న రైతు సంక్షేమ కార్యక్రమాలతో రైతుల ముఖంలో సంతోషం వెల్లివిరియగా, నెడు పంటలు ఎండిపోవడంతో రైతులు బాధ పడుతున్నారన్నారు..బీరప్ప దయతో సకాలంలో వర్షాలు కురియాలని ఆయన ఆయన వేడుకున్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు జీడిపల్లి రాంరెడ్డి, ఎంపీటీసీ వేల్పుల స్వామి, సొసైటీ వైస్ చైర్మన్ కుర్మా యాదగిరి, నాయకులు చిలువేరి మల్లారెడ్డి, కంది రాంరెడ్డి, బక్క కనకయ్య, వెంకట్ గౌడ్, కనికి భాస్కర్, ప్రవీణ్, నీల రాజయ్య, మంగ యాదగిరి తదితరులు పాల్గొన్నారు. ఇంటర్ ఫలితాలలో ఎంపీసీ విభాగంలో రాష్ట్ర ప్రథమ ర్యాంక్ సాధించిన సుతారి కావ్య ను ఎమ్మెల్యే సన్మానించారు.

# రిజర్వేషన్లు రద్దు చెయ్యటమే బిజెపి విధానం

– బిజినెస్ పాటిల్ ను ఇంటికి పంపండి – ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతరావు



**జుక్కల్ ఆర్సి ప్రజా జ్యోతి ఏప్రిల్ 29** ఎస్సీ, ఎస్టీ, బీసీ బడుగు బలహీన వర్గాల రిజర్వేషన్లు రద్దు చేయటమే బిజెపి విధానమని కేంద్రంలో బీజేపీ అధికారంలోకి రాగానే రిజర్వేషన్ల రద్దు చెయ్యటం జరుగుతుందని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మికాంతరావు అన్నారు. సోమవారం నాడు జుక్కల్ మండల కేంద్రంలో జుక్కల్ నియోజకవర్గ స్థాయి ముఖ్య కాంగ్రెస్ నేతలతో సన్నహక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ప్రతి కాంగ్రెస్ నాయకుడు కాంగ్రెస్ కార్యకర్త ఈ పార్లమెంట్లో ఎన్నికల్లో సైనికునిగా ముందుకు సాగాలని 10 సంవత్సరాలుగా ఎంపీగా ఉన్న బీబీ పాటిల్ జహీరాబాద్ పార్లమెంటును గానీ జుక్కల్ నియోజకవర్గన్నీ ఎలాంటి అభివృద్ధి చేయలేదని తమ బిజినెస్ తమ నల్ల వ్యాపారం అభిరుద్దీ పరుచుకొని దానికి కప్పిపుచ్చుకోవడానికి ఆయన రాజకీయాన్ని అస్త్రంగా చేసుకొని స్వార్థప్రయోజనల కోసం ముందుకు సాగుతున్నారన్నారు, పార్లమెంటు ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ గెలవదు అన్న ఉద్దేశంతో స్వార్థపూరిత రాజకీయాలను నెమరు వేసుకొని బీబీ పాటిల్ ఈరోజు బిజెపిలో చేరటం జరిగిందన్నారు, బిజినీస్ పాటిల్ కు ప్రజలు మరోసారి అవకాశం ఇస్తే నియోజకవర్గం అంతా చీకటిమయం కావడమే కాకుండా ఆక్రమ ఇసుక ఆక్రమ వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగటమే కాకుండా ప్రజలందరికీ భయభ్రాంతులకు గురిచేయడం జరుగుతుందాని ఇప్పటికే ఆయా పార్టీల నాయకులకు మభ్యపెట్టి డబ్బులు ఆశ చూపి బిజెపిలో చేర్చుకోవడం జరిగిందని బిజెపిలో చేరిన నాయకులకు ప్రజలు ఎవరు నమ్మవద్దన్నారు. ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి ప్రజాసేవకుడైన కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి సురేష్ షెట్కార్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు, కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఉపాధి ఉద్యోగ అవకాశాలు రైతులకు రుణమాఫీ జహీరాబాద్ లో ఫార్మసిటీ ఏర్పాటు మారుమూల జుక్కల్ ప్రాంతంలో పరిశ్రమల ఏర్పాటు రైలు మార్గం ఏర్పాటు జరుగుతుందన్నారు. తెలంగాణలో బిఆర్ఎస్ పార్టీ నామరూపం లేకుండా పోతుందని అది మూడవ స్థాయికి చేరుకుంది కాబట్టి బిఆర్ఎస్ కు ఓటు ఓటు వేస్తే గంగలో మునిగినట్టే అన్నారు, ఈ సన్నాహక సమావేశంలో ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలురాజ్ గిరిజ షెట్కార్, కాంగ్రెస్ ముఖ్యనాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీలకు సరిపడె నీడ ఏర్పాటు చేయాలి

– డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి



**గజ్వేల్ ఏప్రిల్ 29(ప్రజాజ్యోతి** ఉపాధి హామీ కూలీలకు సరిపడే విధంగా నీడను ఏర్పాటు చేయాలని సోమవారం నాడు వర్గల్ మండల్ మైలారం గ్రామ ఉపాధి పని ప్రదేశానికి వెళ్ళిన సందర్భంగా డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి ప్రభుత్వానికి తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వర్గల్ మండల్ లో 27 గ్రామ పంచాయతీలలో 6,678 జాబ్ కార్డు కుటుంబాలకు గాను 13,112 కూలీలున్నరన్నారు. ఇందులో క్రియశీలకంగా పనిచేసే జాబ్ కార్డు కుటుంబాలు 4,871 గాను 8,402 కూలీలు క్రియశీలకంగా పనిచేస్తున్నరన్నారు. మైలారంలో జాబ్ కార్డు కుటుంబాలు 238 గాను 470 మంది కూలీలున్నరన్నారు. ఇందులో క్రియశీలకంగా 184 జాబ్ కార్డులుంటే 298 మంది కూలీలు పనిచేసున్నప్పటికి నాలుగు గుంజలు పాతిన నీడ ఎక్కడ కుడా సరిపొదన్నారు. అన్ని గ్రామాలలో కూలీలకు సరిపడ నీడనందించి వేసవి ఎండ నుంచి కొంతమెరకైన ఉపశమనం కలిగించాలన్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం ఒక చట్టబద్ధమైన పథకం. ఈ పథకం ద్వారా చేపట్టే పనులన్నింటికీ చట్టబద్ధత ఉంది. ఈ పథకంలో పనిచేసే కూలీలకు పని ప్రదేశాల్లో తాగునీరు, పని చేసే మహిళలకు ఐదేళ్ల లోపు పిల్లలుంటే వారిని చూసుకునేందుకు ఒక ఆయా, ప్రమాదం జరిగితే ప్రాథమిక చికిత్స చేసేందుకు మెడికల్ కిట్ అందుబాటులో ఉంచాలని ఈ పథకం మాస్టర్ సర్క్యులర్ 2022-23లో చాప్టర్ 8.1లో స్పష్టంగా వివరించారు. పనిచేసే సమయంలో ఎవరైనా కూలీలు ప్రమాదానికి గురైతే వారికి వైద్యం చేయించడమే కాకుండా ఆ రోజు కనీసం సగం వేతనం తగ్గకుండా చెల్లించాలని చట్టంలో పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆసుపత్రిలో చేర్పించడం, ట్రీట్మెంట్, మందులు ఉచితంగా ఇవ్వాలని పేర్కొన్నారు. ప్రమాదంలో మరణించిన ఉపాధి హామీ కూలీల కుటుంబాలకు ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన అందిస్తారు. పని ప్రదేశాల్లో కూలీల పిల్లలకు ఏదైనా ప్రమాదం జరిగినా రాష్ట్ర ప్రభుత్వమే వారికి వైద్యం చేయించాల్సి ఉంది. బీమా వంటివి మినహాయిస్తే.. గడ్డపార, పార, మట్టిని మోసేందుకు తట్టలు ఈ పథకం ద్వారా అందించాలి. గడ్డపార పదును చేసుకునేందుకు ప్రతి వారం 9రూ లు అలవెన్సును గతంలో ఇచ్చేవారు. ఇప్పుడు కూలీలు తమ సొంత ఖర్చులతోనే పనిముట్లను వినియోగించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. గతంలో వేసవి వచ్చే సరికి ప్రతి ఏటా మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేసేవారు. మజ్జిగ పంపిణీ చేయలేకపోతే అందుకు అవసరమైన అలవెన్సును వేతనంతో పాటు అందించేవారు. పని ప్రదేశాల్లో చెట్లు కూడా లేని చోట ఎండ వేడిమి నుంచి రక్షణకు షేడ్స్ వేసి గతంలో నీడను కల్పించేవారు. గతంలో సరఫరా చేసిన షేడ్స్ సైతం చిరిగిపోయి ఎక్కడా అందుబాటులో లేకుండా పోయాయి. మెడికల్ కిట్స్ లేకపోవడంతో ఏదైన ప్రమాదాలు జరిగితే హుటాహుటిన స్థానికంగా ఉన్న ఆసుపత్రులకు వెళ్లే లోపు మరింత అనారోగ్యం పాలవుతున్నారు. కాబట్టి కూలీలకు తగ్గ నీరు, నీడ, మెడికల్ కిట్స్ ను అందించాలని కొరుతున్నాం.

# మెదక్ గడ్డపై కాషాయ జెండా ఎగరడం ఖాయం

## - మండల అధ్యక్షులు సాయిరెడ్డి రాంరెడ్డి



మర్యాక్ ఏప్రిల్ 29(ప్రజాజ్యోతి ) మర్యాక్ మండలంలోని శివార్ వెంకటాపూర్ గ్రామంలో మెదక్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి రఘునందన్ రావు కి మద్దతు తెలుపుతూ మండల పార్టీ అధ్యక్షులు సాయి రెడ్డి రామ్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున గడపగడపకు కరపత్రాలను పంచుతు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈ తొమ్మిది సంవత్సరాలలో చేపట్టిన సంక్షేమ పథకాలు అభివృద్ధిని సేవలు మరువ లేనివని తెలుపుతూ ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసపూరిత వాగ్దానాలను విధివిధానాలను గడపగడపకు తెలుపుతూ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల మాజీ అధ్యక్షులు రమేష్ గుప్తా ప్రస్తుత మండల ఉపాధ్యక్షుడు కొమురయ్య,ప్రధాన కార్యదర్శి రాజేందర్ సింగ్, కుంట సత్యం,బీజేవైఎం మండల అధ్యక్షులు పంజా మధు, శ్రీనివాస్,సినియర్ నాయకులు మల్లేశం, నర్సింలు,బీజేపీ గ్రామ అధ్యక్షులు ఎర్రయ్య, ,మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు రాజు, నాయకులు పుట్ట శ్రీధర్, ,గుర్రాల రాజు, గుర్రాల సత్తయ్య,దర్శనాల శ్రీనివాస్,పుట్ట సత్తయ్య, కానమైన ప్రవీణ్, జి. వీరస్వామి, జి. రమేష్ బీజేపీ సినియర్ నాయకులు గ్రామస్తులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### ఇచ్చిన మాట కోసం కట్టుబడి ఉన్న

# పార్టీ కాంగ్రెస్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్



మహబూబ్ నగర్ ఏప్రిల్ 29 ( ప్రజా జ్యోతి బ్యూరో ) ఇచ్చిన మాట కోసం కట్టుబడి ఉన్న పార్టీ కాంగ్రెస్ పార్టీ అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమ వారం హన్వాడ మండలం పెద్దదర్పల్లి గ్రామంలో జరిగిన పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో ఆయన ఇంటింటి ప్రచారం లో పాల్గొని కాంగ్రెస్ పార్టీ కి ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ పార్టీ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఏకకాలంలో లక్ష రూపాయలు రుణమాఫీ చేసింది అని ఆయన గుర్తు చేశారు. ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ పార్టీ ఆగస్టు 15లోగా రుణమాఫీ చేస్తామని, ఆరు గ్యారెంటీలను అర్హులైన వారికి అమలు చేస్తున్నాం అని, ఎన్నికల కోడ్ వల్లనే కొన్ని సంక్షేమ పథకాలు ఆగిపోయాయని ఆయన స్పష్టం చేశారు. మోడి గత పది సంవత్సరాలుగా మనకు ఏమిచేయలేదని, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి కూడా చిల్లిగవ్వ నిధులు మంజూరు చేయలేదని, గుజరాత్ రాష్ట్రంలో అభివృద్ధి చేశారు అని, అలాగే కేసిఆర్ కి రాజకీయ బిక్ష పెట్టినప్పటిన మహబూబ్ నగర్ కు ద్రోహం చేసి అభివృద్ధి అంతా కేసిఆర్ స్వంత జిల్లా మెదక్ కు వేలకోట్ల రూపాయలు తరలించారు అని ఆయనఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ పేదలు బుదుగు బలహీన వర్గాలకు, ఎస్సీ ఎస్టీల కోసం రిజర్వేషన్లు అందిస్తే, ఇప్పుడు మోడి అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు తొలగిస్తామని అంటున్నారు మీరు ఆలోచన చేయాలని ఆయన ప్రజలకు సూచించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తొల్ల మాసయ్య తన అనుచరులతో కలిసి ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు. వారికి ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మారేపల్లి సురేందర్ రెడ్డి, ఎంపిటిసి మునెమ్మ, మహేందర్, చెన్నయ్య, రామస్వామి గౌడ్, చిన్న యాదయ్య గౌడ్, భీమేష్, కేశవులు, ఖాదరయ్య, రవింధర్ గౌడ్, పి వెంకటేష్, మారుతి గౌడ్ తదితరులు పాల్గొన్నారు

### ఇచ్చిన మాట కోసం కట్టుబడి

# ఉన్న పార్టీ కాంగ్రెస్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్



మహబూబ్ నగర్ ఏప్రిల్ 29 ( ప్రజా జ్యోతి బ్యూరో ) ఇచ్చిన మాట కోసం కట్టుబడి ఉన్న పార్టీ కాంగ్రెస్ పార్టీ అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమ వారం హన్వాడ మండలం పెద్దదర్పల్లి గ్రామంలో జరిగిన పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో ఆయన ఇంటింటి ప్రచారం లో పాల్గొని కాంగ్రెస్ పార్టీ కి ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ పార్టీ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఏకకాలంలో లక్ష రూపాయలు రుణమాఫీ చేసింది అని ఆయన గుర్తు చేశారు. ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ పార్టీ ఆగస్టు 15లోగా రుణమాఫీ చేస్తామని, ఆరు గ్యారెంటీలను అర్హులైన వారికి అమలు చేస్తున్నాం అని, ఎన్నికల కోడ్ వల్లనే కొన్ని సంక్షేమ పథకాలు ఆగిపోయాయని ఆయన స్పష్టం చేశారు. మోడి గత పది సంవత్సరాలుగా మనకు ఏమిచేయలేదని, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి కూడా చిల్లిగవ్వ నిధులు మంజూరు చేయలేదని, గుజరాత్ రాష్ట్రంలో అభివృద్ధి చేశారు అని, అలాగే కేసిఆర్ కి రాజకీయ బిక్ష పెట్టినప్పటిన మహబూబ్ నగర్ కు ద్రోహం చేసి అభివృద్ధి అంతా కేసిఆర్ స్వంత జిల్లా మెదక్ కు వేలకోట్ల రూపాయలు తరలించారు అని ఆయనఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ పేదలు బుదుగు బలహీన వర్గాలకు, ఎస్సీ ఎస్టీల కోసం రిజర్వేషన్లు అందిస్తే, ఇప్పుడు మోడి అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు తొలగిస్తామని అంటున్నారు మీరు ఆలోచన చేయాలని ఆయన ప్రజలకు సూచించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తొల్ల మాసయ్య తన అనుచరులతో కలిసి ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు. వారికి ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మారేపల్లి సురేందర్ రెడ్డి, ఎంపిటిసి మునెమ్మ, మహేందర్, చెన్నయ్య, రామస్వామి గౌడ్, చిన్న యాదయ్య గౌడ్, భీమేష్, కేశవులు, ఖాదరయ్య, రవింధర్ గౌడ్, పి వెంకటేష్, మారుతి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# దీపా దాస్ మున్షీని సన్మానించిన యెన్నం



మహబూబ్ నగర్ ఏప్రిల్ 29 ( ప్రజా జ్యోతి బ్యూరో ) తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జీ దీపాదాస్ మున్షిని సోమ వారం మహబూబ్ నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఘనంగా సన్మానించారు.

# మాజీ సర్పంచ్ కుమారుడిపై ఎస్పీకి ఫిర్యాదు



దేవరకద్ర, ఏప్రిల్ 29 (ప్రజా జ్యోతి) అడ్డాకుల మండలం బలీదుపల్లి గ్రామం మాజీ సర్పంచ్ కుమారుడు సత్య రెడ్డి తన ప్లాటును దౌర్జన్యంగా ఆక్రమిస్తున్నాడని సోమవారం జిల్లా ఎస్పీని ఫిర్యాదు చేసినట్లు బాధితుడు వెంకటేష్ తెలిపారు. తన ప్లాటులో ఏప్రిల్ 25 నాడు సత్యారెడ్డి నా భూమి అంటూ జేసిబీతో అక్రమంగా తన ప్లాట్లో ఉన్న రాళ్ళు, కంపను తొలగించాడని, 26 నాడు అడ్డాకుల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు వివరించారు. పోలీస్ స్టేషన్ కు వచ్చిన సత్యారెడ్డి నన్ను బూతులు తిడుతూ, అసభ్య పదజాలంతో ఎరుకల కొడకా నీకెందుకీ ఇవ్వాలి రా భూమి అని బెదిరించాడని, ఎమ్మార్వో ఆఫీస్ చుట్టూ తిరిగితే చంపేస్తానంటూ భయభ్రాంతులకు గురి చేస్తున్నాడని ఫిర్యాదు చేసినట్లు వివరించారు. సత్యారెడ్డి నుండి నాకు, నా కుటుంబానికి ప్రాణాహాని ఉందని, అతనిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ఎస్పీకి ఫిర్యాదు చేసినట్లు వెంకటేష్ పేర్కొన్నారు.

# చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల ఏఐసీసీ కో ఇంచార్జిగా టిఆర్ఆర్



పరిగి, ఏప్రిల్ 29: (ప్రజా జ్యోతి) డిసిసి అధ్యక్షులు పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల ఏఐసీసీ కో ఇంచార్జి గా నియమితులు అయ్యారు. ఈ సందర్భంగా పార్టీ గెలుపు కోసం శాయశక్తులా పనిచేస్తామని ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి తెలిపారు.

# చేవెళ్ల గడ్డపై బీజేపీ జెండా ఎగరడం ఖాయం

## - దేశానికి మోడీ నాయకత్వం ఎంతైనా అవసరం

## - తెలంగాణ వ్యాప్తంగా బిజెపి హవా





యాలాల్ ఏప్రిల్ 29 ప్రజా జ్యోతి చేవెళ్ల గడ్డపై బీజేపీ జెండా ఎగరడం ఖాయమని ఎంపీపీ బాలేశ్వర గుప్తా అన్నారు. సోమవారం మండల పరిధిలోని కోకట్, కమల్ పూర్, నాగసముందర్ గ్రామాలలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. చేవెళ్ల పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డి అభ్యర్థిత్వాన్ని బలపరిచి భారీ మెజార్టీ అందించాలని కోరారు. అనంతరం వారు మాట్లాడుతూ... తెలంగాణ వ్యాప్తంగా బిజెపికి సానుకూల పవనాలు కొనసాగుతున్నాయన్నారు. యావత్ భారతదేశం నరేంద్ర మోడీ నాయకత్వాన్ని కోరుకుంటుందన్నారు. యువతలో 99 శాతం బిజెపి వైపు మొగ్గు చూపడం శుభ పరిణామమని అన్నారు. బిజెపి పార్టీ గుర్తు అయిన కమలం పువ్వును ప్రతి ఒక్కరి చెంతకు తీసుకువెళ్లడమే ప్రధాన లక్ష్యంగా ఇంటింటి ప్రచారాన్ని కొనసాగించడం జరుగుతుందన్నారు. అనంతరం గ్రామ యువత పెద్ద ఎత్తున పార్టీ కండువా కప్పుకొని పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో నారాయణరెడ్డి, దేవనూర్ శివకుమార్, మండల పార్టీ ప్రెసిడెంట్ యాదగిరి, ప్రధాన కార్యదర్శులు మధు, అరుణ్, సీనియర్ నాయకులు శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# టిఆర్ఆర్ ఆధ్వర్యంలో జోరుగా సాగుతున్న కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం

– పాల్గొన్న ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డి సతీమణి సీతా దేవి, ఎమ్మెల్యే సతీమణి ఉమా రామ్మోహన్ రెడ్డి



**పరిగి, ఏప్రిల్ 29 : (ప్రజా జ్యోతి)** పరిగి పట్టణంలో పార్లమెంటు ఎన్నికల సందర్భంగా డిసిసి అధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి తో పాటు ఎంపీ రంజిత్ రెడ్డి, సతీమణి సీతా దేవి, అలాగే ఎమ్మెల్యే సతీమణి ఉమా రామ్మోహన్ రెడ్డి పట్టణంలో సోమవారం శ్రీనివాస కాలనీ, ప్రేమ్ నగర్, ఎన్టీఆర్ నగర్ కాలనీలో ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. హస్తము గుర్తుకు ఓటు వేసి ఎంపీ గా రంజిత్ రెడ్డి ని గెలుపించాలని కోరారు. దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో రావడం ఆవశ్యకమని బిజెపి లాంటి పార్టీ మళ్లీ ఒకసారి గెలిస్తే రిజర్వేషన్లను తీసివేస్తుందని, భవిష్యత్తులో బడుగు బలహీన వర్గాల బతుకు అంధకారం అవుతుందని తెలిపారు. బీజేపీ రాజ్యాంగాన్ని మార్చాలనే ఆలోచనలో ఉందని అది గ్రహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# భవిష్యత్తు తరాలను దృష్టిలో పెట్టుకొని కారు గుర్తుకు ఓటెయ్యాలి

– బిజెపికి ఓటు వేస్తే చెత్తబుట్టిలో వేసినట్టే
– కాంగ్రెస్ అబద్ధాలు చెప్పే అధికారంలోకి వచ్చింది
– చేవెళ్ల పార్లమెంట్అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ భారీ మెజార్టీతో గెలిపించాలి
– తాండూర్ మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి





**బషీరాబాద్ ఏప్రిల్ 29 ప్రజాజ్యోతి** పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం రోజు పైలెట్ రోహిత్ రెడ్డి బషీరాబాద్ మండల పరిధిలో స్ట్రీట్ కార్నర్ మీటింగ్ లో పాల్గొన్నారు. నీళపల్లి ఏకాంబరి దేవాలయంలో ప్రత్యేక పూజల అనంతరం నీళపల్లి, మైల్వార్ స్ట్రీట్ కార్న ర్,దామర్ చెడ్ స్ట్రీట్ కార్నర్, బషీరాబాద్ మండల్ కేంద్రం స్ట్రీట్ కార్నర్ , జీవన్గి గ్రామంలోస్ట్రీ ట్ కార్నర్ ప్రజలను ఉద్దేశించి తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి మాట్లాడుతూ బిజెపికి ఓటు వేస్తే చెత్తబుట్టిలో వేసినట్టే, కాంగ్రెస్ అబద్ధాలు చెప్పి అధికారంలో వచ్చింది ఆరు గ్యారంటీల స్కీంలు చెప్పి ఓట్లు వేసుకొని గద్దెనెక్కినారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని చేయలేకపోయారు , ధాన్యానికి గిట్టుబాటు ధర ఇవ్వలేదు, కరెంటు సక్రమంగా ఇవ్వలేకపోతున్నారు, కొండను కలవాలంటే ప్రజలకు కొండంత కష్టమవుతుందని అన్నారు.తెలంగాణలో కెసిఆర్ పథకాలు అందని ఇల్లు లేదు, ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించిన ఘనత కెసిఆర్ కి దక్కిందని అన్నారు, భవిష్యత్తు తరాలను దృష్టిలో పెట్టుకొని కారు గుర్తుకు ఓటు వేసి చేవెళ్ల అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ భారీ మెజార్టీతో గెలిపించాలి కోరారు.ఈ కార్యక్రమంలో జెడ్పీవైచేర్మెన్ బైండ్ల విజయ్ కుమార్,జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజు గౌడ్, బషీరాబాద్ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రాజు పటేల్,వైస్ ఎంపీపీ అన్నపూర్ణ,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సికిందర్ ఖాన్,అశోక్ గౌతం, అనంతయ్య, పాండురంగారెడ్డి, రాజు రెడ్డి, గోపాల్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్,వెంకటయ్యగౌడ్, శ్రీనివాస్ రెడ్డి, సుదర్శన్, హనుమంత్ రెడ్డి,నవీన్ రెడ్డి,వెంకటయ్య మునీందర్ రెడ్డి, వీరారెడ్డి,రాఘునత్ రెడ్డి, రంగారెడ్డి,భీంరెడ్డి, సోమశేఖర్ రెడ్డి, నరేందర్ రెడ్డి,దస్తయ్యగౌడ్,అంజీలప్ప,బసప్ప, ప్రభాకర్, బుజప్ప, భీమప్ప, ఈరప్ప, వివిధ గ్రామాల బిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్లో పాసైన విద్యార్థికి ఘన సన్మానం



**కొడంగల్ ఏప్రిల్ 29 ప్రజా జ్యోతి న్యూస్:** కోడంగల్ పురపాలిక పరిధిలోగల బుల్కాపూర్ కు చెందిన కురువ అనిల్ కుమార్ పరిగి లోని ప్రభుత్వ ఎం జి పి టి కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతూ ఎంపీసీలో 466 మార్కులు సాధించి స్టేట్ మూడో ర్యాంకు సాధించడంతో విద్యార్థి కురువ అనిల్ ను కొడంగల్ ఎంపీపీ ముద్దప్ప దేశ్ముఖ్, పిఎసిఎస్ చైర్మన్ కటకం శివకుమార్ గుప్తా , ప్రపాలక వైస్ చైర్మన్ ఉషారాణి, రాజేందర్ , డిడిఎస్ఎస్ జిల్లా అధ్యక్షుడు జయతీర్థ చారి మాజీ ఎంపిటిసి ఏనుగుల భాస్కర్ , మురారి వశిష్ట వైద్యులు డాక్టర్ సాకేత్,తదితరులు కురువ అనిల్ కు శాలువాతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు .

# కాంగ్రెస్ పార్టీ భారీ ర్యాలీతో ఇంటింటి ప్రచారం

– కాంగ్రెస్ గెలుపు ప్రగతికి మలుపు మున్సిపల్ చైర్మన్ ఆర్ జగదీశ్వర్ రెడ్డి




**కొడంగల్ ఏప్రిల్ 29 ప్రజా జ్యోతి న్యూస్** కోడంగల్ మున్సిపల్ కేంద్రంలో మున్సిపల్ చైర్మన్ ఆర్ జగదీశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు భారీ ర్యాలీ గ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ ఆర్ జగదీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని గెలిపించి ప్రభుత్వ ఏర్పాటు చేయడానికి సహకరించిన మీరందరూ పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి వంశీచంద్రెడ్డికి భారీగా ఓట్లు వేసి గెలిపించాలని కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేయడంలో మీ వంతు సహకారం అందించాలని కాంగ్రెస్ పార్టీకి వేసే ప్రతి ఓటు అభివృద్ధికి మలుపు అవుతుందని మన ఎమ్మెల్యే మన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో మన కోడంగల్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పరచుకుందామని ప్రజలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఉషారాణి , పిఏసిఎస్ చైర్మన్ కటకం శివకుమార్ గుప్తా కొడంగల్ మండల అధ్యక్షుడు నందారం ప్రశాంత్ గుప్తా , టౌన్ అధ్యక్షుడు కొడంగల్ నయీమ్ , కోట్రికె లక్ష్మీనారాయణ గుప్తా , మురారి వశిష్ట , మిఠాయి రాజేందర్ , అచ్చు గట్ల శ్రీకాంత్ , మరియు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గుడ్లు, దాన, భూముల

# స్కాములు చేసిన రంజిత్ రెడ్డికి చేవెళ్ల ప్రజలు బుద్ధి చెప్తారు

– ఈ ప్రాంత బిడ్డ విశ్వేశ్వర్ రెడ్డి మచ్చలేని నాయకుడు
– చేవెళ్ల అసెంబ్లీ ఇంచార్జ్ బిజెపి సీనియర్ నాయకుడు కేఎస్ రత్నం
పదివేల మందితో మందకృష్ణ సభను విజయవంతం చేస్తాం
– వికారాబాద్ నియోజకవర్గ బిజెపి పార్టీ కో ఆర్డినేటర్ వడ్ల నందు



**వికారాబాద్ ప్రతినిధి, ఏప్రిల్29(ప్రజా జ్యోతి):** అంగన్వాడి గుడ్లు, కోళ్ల దాన, గుడిని కూలగొట్టి భూముల స్కాములు చేసిన రంజిత్ రెడ్డిని చేవెళ్ల ప్రజలు ఓడించి తీరుతారని చేవెళ్ల అసెంబ్లీ ఇన్చార్జి బిజెపి నాయకుడు కె ఎస్ రత్నం అన్నారు. వికారాబాద్ కు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ బిజెపికి మద్దతుగా సభ నిర్వహించేందుకు వస్తున్న తరుణంలో ఎమ్మార్పీఎస్ నాయకులు ఆనంద్ తో కలిసి వికారాబాద్ నియోజకవర్గ బిజెపి కోఆర్డినేటర్ వడ్ల నందు సమక్షంలో సోమవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ఒక హోటల్లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లో అమ్మ అంటే ఎవరికి పుట్టిన ఓ బిడ్డ అన్నట్లు... ఈ ప్రాంతంకు ఎలాంటి సంబంధం లేని రంజిత్ రెడ్డి పరిస్థితి ఉందని అన్నారు. కేటీఆర్ బినామీగా ప్రభుత్వ ఆస్తులను కొల్లగొట్టి రంగారెడ్డి జిల్లాలో నాయకత్వాన్ని ఎదగకుండా చేశాడని అన్నారు. నిన్నటి వరకు రకరకాలుగా తూలనాడిన ఎందుకు కాంగ్రెస్ పార్టీలో చేర్చుకున్నారో రేవంత్ రెడ్డి విజ్ఞతకే తెలుసు అని అన్నారు. అసలు ఈ జిల్లాతో ఎలాంటి సంబంధం లేని రంజిత్ రెడ్డికి జిల్లాను అభివృద్ధి చేయడం తన స్వప్నమని చెప్పుకోవడానికి ఎలా వస్తుందని అన్నారు. చేవెళ్ల ప్రజలు రంజిత్ రెడ్డి స్కాముల విషయాలు తెలుసుకున్నారని అతనికి ఓటు వేయడం జరగదని అన్నారు.అలుపెరుగని సుదీర్ఘ ఉద్యమం చేస్తున్న మంద కృష్ణ మాదిగ వర్గీకరణ అంశం న్యాయం పరమైనదని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గుర్తించారని అన్నారు. వర్గీకరణతో అన్ని రంగాలలో నీ ఉపకులాలకు న్యాయం జరుగుతుందని అన్నారు. జరిగే మందకృష్ణ మాదిగ బహిరంగ సభకు శ్రేణులు పెద్ద ఎత్తున తరలి రావాలి అన్నారు. వికారాబాద్ నియోజకవర్గ బిజెపి పార్టీ కో ఆర్డినేటర్ వడ్ల నందు మాట్లాడుతూ 30న వికారాబాద్ కు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ బిజెపికి మద్దతుగా సభ నిర్వహించేందుకు వస్తున్న తరుణంలో ప్రజలు బిజెపి అభిమానులు భారీ ఎత్తున తరంగావాలన్నారు. ఎమ్మార్పీఎస్ నాయకులు మందకృష్ణ మాదిగ ఎస్సీ వర్గీకరణ జరిగేంతవరకు తన పోరాటం ఆపేది లేదని నమ్మకం కల్పించి ఎంతో మంది జాతీయ నాయకులను కదిలించిన ఘనత ఆయనదన్నారు. కొంతమంది సోషల్ మీడియా ద్వారా బిజెపి అధికారంలోకి వస్తే రాజ్యాంగం మార్చేస్తుందని, కులాల మధ్య చిచ్చు పెడుతుందని తప్పుడు ప్రచారం చేస్తున్నారని అన్నారు. వాటన్నిటిని తిప్పి కొట్టి బిజెపితోనే దేశం అభివృద్ధికి బాటలు వేస్తుందని, అన్ని జాతుల వారు అభివృద్ధి చెందుతారని నమ్మకం ఉందన్నారు. తప్పుడు ప్రచారం చేస్తున్న వారికి త్వరలోనే తగిన గుణపాఠం దక్కుతుందన్నారు. దేశంలో ఏ పార్టీ కూడా ఎస్సీ వర్గీకరణకు మద్దతు తెలుపలేదని ప్రధాని మోదీ స్వయంగా కమిటీలను ఏర్పాటు చేసి ఎస్సీ వర్గీకరణ కోసం కృషి చేశారన్నారు. సార్ కృష్ణ మాదిగ జీవితం ఎస్సీ వర్గీకరణ కోసమే అంకితం అన్నట్లుగా ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా ఉద్యమాన్ని చేశారని గుర్తు చేశారు.దేశంలో మాల మాదిగలు ఎదుర్కొంటున్న సమస్యను క్షుణ్ణంగా తెలుసుకొని వారికి హామీ ఇవ్వడం ద్వారా భారతీయ జనతా పార్టీకి మద్దతుగా వచ్చి పార్టీ గెలుపు కోసం మందకృష్ణ మాదిగ కృషి చేస్తున్నారని తెలిపారు.దేశంలోని అన్ని ఉపకులాలు మందకృష్ణ మాది కు రుణపడి ఉంటాయని తెలిపారు. చేవెళ్లలో గెలిచేది బిజెపి పార్టీలను ఇతర పార్టీలకు అర్థమైందని అందుకే కొంతమంది నాయకులు ఇంటి నుంచి కూడా బయటకు రావడం లేదన్నారు. మరికొన్ని రోజుల్లో వికారాబాద్ నియోజకవర్గము కాశాయంగా మారిపోతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షుడు మాధవరెడ్డి, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు ఆనంద్, నవీన్, జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షుడు గాలయ్య, వివిధ నియోజకవర్గాల ఎమ్మార్పీఎస్ నాయకులు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# ధారూర్‌లో దద్దరిల్లిన రంజిత్ రెడ్డి రోడ్ షో

- అన్ని వర్గాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం
- బిజెపి మళ్లీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మారుస్తారు
- చేవెళ్ల కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి





**వికారాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 29(ప్రజా జ్యోతి):** అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమని చేవెళ్ల కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డి అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం చేవెళ్ల పార్లమెంట్ పరిధిలోని వికారాబాద్ నియోజకవర్గం ధారూర్ అంబేద్కర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన రోడ్ షో కార్యక్రమంలో అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తో కలిసి పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. బిజెపికి మళ్ళీ ఓటేస్తే రిజర్వేషన్లు రద్దు చేసి గాన్ని రాజ్యాంగాన్ని మారుస్తారని అన్నారు. కార్పోరేట్లకు కొమ్ము కాసే బిజెపికి ఓటు వేస్తే నరేంద్ర మోడీ రాజరిక పాలన తెస్తారని అన్నారు. మహిళల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ పెద్దపీట వేస్తుందని అన్నారు. ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ఒక సైనికుడిలా ఇంటింట ప్రచారం చేస్తూ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. వికారాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి రూ.500 కోట్లు మంజూరయ్యాని ఆయన చెప్పారు. రేపు జరగబోయే పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి పెద్ద ఎత్తున ఓట్లు వేసి నన్ను ఎంపీగా గెలిపించాలని విజ్ఞప్తి చేసారు. అశేష జన వాహినితో దద్దరిల్లున రోడ్ షోకు విశేష స్పందన లభించింది అన్నారు. ఈ కార్యక్రమంలో టీపీపీసీసీ జనరల్ సెక్రెటరీ రఘువీరారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

# గిరిజన తండాలు కాంగ్రెస్‌తోనే అభివృద్ధి..!

- మాజీ సర్పంచ్ రాజు



**నందిగామ, ఏప్రిల్ 29(ప్రజాజ్యోతి)** నందిగామ మండల పరిధిలోని చాకలిదని గుట్ట గ్రామ పంచాయతీలో మాజీ సర్పంచ్ జటావత్ రాజు నాయక్ ఆద్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. మహబూబ్ నగర్ పార్లమెంట్ అభ్యర్థి చల్లా వంశీ చందర్ రెడ్డి ని బారీ మెజారిటీతో గెలిపించాలని సోమవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారూ. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తులసీరామ్ నాయక్, శ్రీను నాయక్, రూప్ సింగ్, భిక్ష నాయక్, రవి నాయక్, సోమ్లా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## షాబాద్ మండలంలోని చందన వెళ్లి గ్రామంలో ఉప్పల మైసమ్మ దేవాలయంలో పూజ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక జడ్పీటిసి

**షాబాద్ ప్రజా జ్యోతి (29.04.2024)** షాబాద్ మండలంలోని చందన వెళ్లి గ్రామంలో ఉప్పల మైసమ్మ దేవాలయంలో పూజ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక జడ్పీటిసి పట్నం అవినాష్ రెడ్డి, గ్రామ మాజీ సర్పంచ్ కోలన్ ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# గిరిజన తండాలు కాంగ్రెస్‌తోనే అభివృద్ధి..!

- మాజీ సర్పంచ్ రాజు




**నందిగామ, ఏప్రిల్ 29(ప్రజాజ్యోతి):** నందిగామ మండల పరిధిలోని చాకలిదని గుట్ట గ్రామ పంచాయతీలో మాజీ సర్పంచ్ జటావత్ రాజు నాయక్ ఆద్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. మహబూబ్ నగర్ పార్లమెంట్ అభ్యర్థి చల్లా వంశీ చందర్ రెడ్డి ని బారీ మెజారిటీతో గెలిపించాలని సోమవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారూ. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జటావత్ లక్ష్మణ్ నాయక్, తులసీరామ్ నాయక్, శ్రీను నాయక్, రూప్ సింగ్, భిక్ష నాయక్, రవి నాయక్, సోమ్లా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌తోనే గ్రామాల అభివృద్ధి..!

- ఎంపీటీసీ కొమ్ము కృష్ణ

**నందిగామ, ఏప్రిల్ 29(ప్రజాజ్యోతి):** కాంగ్రెస్ తోనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని కాంగ్రెస్ నాయకులు అన్నారు. సోమవారం నందిగామ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి వంశీ చందర్ రెడ్డి ని గెలిపించాలని కాంగ్రెస్ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చంద్రపాల్ రెడ్డి, కృష్ణ, రాములు, వెంకట్ రెడ్డి, అంజయ్య, అంజి తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ బూత్‌ల పర్యవేక్షణ.. ఓటరు స్లిప్పుల పంపిణీ



**యాచారం, ఏప్రిల్ 29 (ప్రజాజ్యోతి):** పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మండల వ్యవసాయ అధికారి ఎన్నికల అధికారి సందీప్ కుమార్ శుక్రవారం మండల పరిధిలోని పలు పోలింగ్ బూత్ లను సందర్శించడంతోపాటు పోలింగ్ బూత్లలో కనీస సౌకర్యాల లభ్యతను పరిశీలించారు. నాలుగవ సెక్టార్ లో గల 5, 6, 7, 8, 17, 18, 19, 20, 21, 22, 28 మరియు 29వ పోలింగ్ బూత్ లలో మంచినీరు, విద్యుత్, ఫర్నిచర్, ర్యాంపులు ఇతర సౌకర్యాలు పరిశీలించారు. ఏమైన సదుపాయాల కొరత ఉంటే అధికారుల దృష్టికి తేవాలన్నారు. ప్రతి పోలింగ్ స్టేషన్లో విధి నిర్వహణలో ఉండే సిబ్బందికి ఓటర్లకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని సదుపాయాలు కల్పించాలని బూత్ స్థాయి అధికారులకు సూచించారు. అనంతరం ఓటర్లకు ఓటరు స్లిప్పుల పంపిణీని పరిశీలించారు. ఎన్నికల నాటికి ప్రతి ఓటర్ కు క్రమం తప్పకుండా ఇంటింటా తిరుగుతూ ఓటరు స్లిప్పులను పంపిణీ చేయాలన్నారు.

# ప్రారంభమైన వరి కొనుగోలు కేంద్రం



**అందోల్, ఎప్రిల్29 (ప్రజాజ్యోతి):** అందోల్ మండలం కన్సాన్ పల్లి గ్రామంలో సోమవారం రైతులకు అందుబాటులో ప్రభుత్వ వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. జిల్లా సహకార బ్యాంకు వారి ఆధ్వర్యంలో ఈ వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్ర నిర్వాహకులు మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా రైతులు పండించిన ప్రతి గింజను కొనుకోలు చేసేందుకు ఈ ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు ఉపయోగపడుతాయని అన్నారు. రైతులు దళారులకు తక్కువ ధరకు తమ పంటను అమ్మి నష్టపోకూడదు అని, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల వద్ద తమ పంటను అమ్మి సరైన దర పొందాలని సూచించారు. ఎ గ్రేడ్ రకానికి క్వింటాకు రూ.2203 గా ప్రభుత్వం చెల్లిస్తుందని, తేమ శాతం ప్రభుత్వ నిభందనలకు అనుగునంగా ఉండేలా రైతులు తమ పంటను ఆరబెట్టిన తర్వాత కొనుగోలు కేంద్రానికి తూకానికి తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో వరికొనుగోలు కేంద్ర నిర్వాహకులు నర్సింలు, అంబయ్య, భరత్ గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి, వీరన్న, ఎచ్ వెంకట్ రెడ్డి, రైతులు దర్శనం, మొగులయ్య, శంకరయ్య, బైరాంలు, పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

- షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
- గబ్రు చౌహాన్ కు కండువా కప్పి పార్టీలో ఆహ్వానించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**కొత్తూరు ఏప్రిల్ 29 (ప్రజా జ్యోతి)** కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం అని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు.సోమవారం షాద్ నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే ప్రతాపరెడ్డి,మాజీ జెడ్పిటిసి శ్యాంసుందర్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ చెందిన సుమారు 50 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కండువా కప్పు పార్టీలోకి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జండాగూడం గోవర్ధన్ గౌడ్, తులసి రామ్ నాయక్,శ్రీను నాయక్, జ్ఞానేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలలో జోరు అందుకున్న కాంగ్రెస్ ప్రచారం

– రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించండి

– పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి డిసిసి ఉపాధ్యక్షుడు ఆగి రెడ్డి





**చేవెళ్ల ఏప్రిల్ 29(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మండలంలో కాంగ్రెస్ పార్టీ ప్రచారం జోరు అందుకుంటుంది. కాంగ్రెస్ ప్రచారానికి గ్రామాలలో ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని చేవెళ్ల పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షుడు ఆగిరెడ్డి అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్ రెడ్డి గెలుపు కోసం చేవెళ్ల మండల పరిధిలోని కమ్మెట ఉరేళ్ల మొండి వాగు గ్రామాలలో కాంగ్రెస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన అందిస్తుందన్నారు. రాష్ట్రంలో బిజెపి బీఆర్ఎస్ పార్టీలను ప్రజలు నమ్మేస్థితిలో లేరన్నారు. చేవెళ్లలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారానికి ప్రజలు బ్రహ్మ రథం పడుతున్నారని స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తామని ప్రజలు చెబుతున్నారని అన్నారు.రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి బీఆర్ఎస్ పార్టీలకు ఓటుతో తగిన గుణపాఠం చెప్పాలన్నారు. బిఆర్ఎస్ రాష్ట్రంలో అవినీతి పాలన కొనసాగించిందని బిజెపి అంటేనే మతతత్వ పార్టీ అని అన్నారు. చేవెళ్ల ప్రాంత అభివృద్ధి గడ్డం రంజిత్ రెడ్డి తోనే సాధ్యమన్నారు. ప్రజా సేవకే అంకితమైన నేత గడ్డం రంజిత్ రెడ్డి అని అన్నారు. రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించి పార్లమెంట్ పంపాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మర్పల్లి మాలతి కృష్ణారెడ్డి, ముడిమ్యాల పిఎసిఎస్ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి, మండల అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి, ఎంపీటీసీలు గుండాల రాములు, భూపతి రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి పెంటయ్య గౌడ్, బిసి సెల్ మండల అధ్యక్షుడు సూర్యాపేట శ్రీనివాస్ గౌడ్, సును గంటి కుమార్, శివకుమార్ గుప్తా,మాజీ ఉపసర్పంచ్ గంగి యాదయ్య, టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్, లక్ష్మీకాంత్ రెడ్డి, మాజీ సర్పంచ్ పడాల ప్రభాకర్, జాంగిర్, బండారి శ్రీనివాస్ రెడ్డి, బురాన్ సురేష్, మద్దెల జంగయ్య, మాజీ సర్పంచ్ కృష్ణ గౌడ్, నర్సింలు, జంగయ్య, వెంకటేష్, బల్వంత్, యాదగిరి, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# పాపిరెడ్డి నగర్‌లో అధ్వాన్న స్థితిలో ఉన్న కరెంటు స్తంభం

– పాపిరెడ్డి నగర్ కాంటెస్టెడ్ అధ్యక్షులు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి చొరవతో నూతన స్తంభం ఏర్పాటు



**కూకట్‌పల్లి, ఏప్రిల్ 29 (ప్రజా జ్యోతి) :** పాపిరెడ్డి నగర్ లోని రోడ్ నెంబర్ 17 రోడ్ లో కరెంటు స్తంభం గత కొద్ది నెలలుగా వైర్ల లోడ్ ఎక్కువగా ఉండడంతో స్తంభం ప్రమాదకరంగా మారిందని గమనించిన స్థానికులు కాంటెస్టడ్ అధ్యక్షుడు చిట్టిరెడ్డి శ్రీధర్ కి విషయాన్ని తెలపడంతో స్పందించిన చిట్టి రెడ్డి శ్రీధర్ రెడ్డి ఈ విషయంపై ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, కార్పొరేటర్ సత్యనారాయణ కి తెలియజేయడంతో వారు సంబంధిత అధికారులకు పై విషయమై చెప్పడముతో అధికారులు కొత్త ఎలక్ట్రికల్ స్తంభాన్ని ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఎమ్మెల్యే, కార్పొరేటర్ ఆదేశాల మేరకు శ్రీధర్ రెడ్డి దగ్గర ఎలక్ట్రికల్ స్తంభాన్ని ఏర్పాటు చేయించారు. ఈ కార్యక్రమంలో ఏసిరెడ్డి, భూపాల్ రెడ్డి, వెంకటేష్ చారి, సునీల్, శ్రీకాంత్, లత, భూలక్ష్మి ఇతరులు పాల్గొన్నారు.

# కూలీలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలి

– ఎంపీడీవో నరేందర్ రెడ్డి

– కురుమిద్దలో నర్సరీ, ఉపాధి హామీ పనులకు పర్యవేక్షణ



**యాచారం, ఏప్రిల్ 29 (ప్రజాజ్యోతి):** ఉపాధి హామీ పనులు నిర్వహిస్తున్న కూలీలకు పని ప్రదేశంలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా క్షేత్రస్థాయిలో అన్ని సౌకర్యాలు కల్పించాలని ఎంపీడీవో నరేందర్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని కురుమిద్దలో సోమవారం నర్సరీ, ఉపాధి హామీ పనులను ఎంపీడీవో సందర్శించారు. ఎంపీడీవో మాట్లాడుతూ.. మొక్కల పెంపకం పట్ల నిర్లక్ష్యం వహించకుండా ప్రతి మొక్కను సంరక్షించాలని వేసవిలో మొక్కల ఎదుగుదలకు మరిన్ని జాగ్రత్తలు వహించాలని సూచించారు. ఉపాధి హామీ పనులను పర్యవేక్షించిన ఆయన.. ఉపాధి పనులకు హాజరవుతున్నా కూలీల మస్టర్లను పరిశీలించారు. కూలీలు క్రమం తప్పకుండా మస్టర్లలో హాజరు వేయించుకోవాలని సూచించారు. మంచినీటి వసతి, ప్రథమ చికిత్స తో పాటు ఇతర వసతులన్నీ కల్పించాలని ఉపాధి హామీ పనులు చేపట్టడానికి కూలీలను పెద్ద మొత్తంలో సమీకరించేలా చూడాలన్నారు. వేసవిలో బానుడి ప్రతాపం కారణంగా కూలీలంతా ఉదయం పూట మాత్రమే పనులు నిర్వహించేలా చూడాలని అన్నారు. కూలీలకు పని ప్రదేశంలో ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా సంబంధిత అధికారులు దృష్టికి తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో ఏపీఓ లింగయ్య, పంచాయతీ కార్యదర్శి అనిల్, కూలీలు ఉన్నారు.

# చేవెళ్ల ప్రాంతపు సమస్యల పై పూర్తి అవగాహనా ఉంది

– చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రంజిత్ రెడ్డి

– శేరిలింగంపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగురేస్తాం

– అన్ని వర్గాల ప్రజల అభివృదే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం

– తెలంగాణ టూరిజాం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి






**కూకట్ పల్లి, ఏప్రిల్ 29 (ప్రజా జ్యోతి) :** చేవెళ్ల ప్రాంతపు సమస్యలపై పూర్తి అవగాహన ఉన్న వ్యక్తిగా వాటికి పరిష్కారం చూపగలిగే మీ నాయకుడిగా ఎల్లప్పుడూ నీకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రంజిత్ రెడ్డి అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం సాయంత్రం శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని అల్విన్ కాలనీ లాస్ట్ బస్ స్టాప్ నందు ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్ సభకు ముఖ్య అతిథులుగా చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్.జి.రంజిత్ రెడ్డి, శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్, తెలంగాణ టూరిజాం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, ఎంబీసీ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ జేరిపేటి జైపాల్, అల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ హాజరై వచ్చే నెల మే 13వ తేదీన ప్రతిఒక్కరు తమ బాధ్యతగా కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో పది సంవత్సరాల బిజెపి పాలనలో ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడ్డారని, రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ అభివృద్ధి అనే మాట పక్కకు పెట్టిందని, శేరిలింగంపల్లిలో కేంద్ర ప్రభుత్వంచే ముడిపడి ఉన్న ఎన్నో సమస్యలు పరిష్కరించలేదని అన్నారు. ఈ పార్లమెంట్ ఎన్నికలలో చేవెళ్ల అభ్యర్థి డాక్టర్.జి.రంజిత్ రెడ్డి ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని, మరొకసారి ఇందిరమ్మ రాజ్యాన్ని తీసుకురావాలని వారు ఓటర్లను విజ్ఞప్తి చేశారు. కేంద్రంలో రాహుల్ గాంధీ నాయకత్వం బలపరిచే విధంగా, దేశ భావి భారత ప్రధానిగా రాహుల్ గాంధీ ని గెలిపించుకునే దిశగా మనవంతు ప్రయత్నంగా చేవెళ్ల పార్లమెంట్ ని గెలిపించి మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి బహుమతిగా ఇవ్వడానికి కాంగ్రెస్ కార్యకర్తలు ముందుండి ప్రచారంలో పాల్గొనాలని మనవి చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు కోరారు. తెలంగాణ రాష్ట్రం మన సీఎం ఏ.రేవంత్ రెడ్డి నాయకత్వంలో అభివృదే ప్రధాన ఎజెండాగా ముందుకు సాగుతున్నారని, చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థిని గెలిపిస్తే నియోజకవర్గన్ని మరింత అభివృద్ధి చేసుకునే అవకాశం ఉందని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ భాను ప్రసాద్, శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ పెద్దలు, కంటెస్టెడ్ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, డివిజన్ ఇన్చార్జులు, మైనారిటీ సోదరులు, మహిళా సోదరీమణులు, యువ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, సేవాదళ్ నాయకులు మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి
# గడ్డం రంజిత్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

– కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టుముక్కల వెంకటేశ్వర రావు




**కూకట్ పల్లి, ఏప్రిల్ 29 (ప్రజా జ్యోతి) :** చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల నేపథ్యం లో చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి కి మద్దతుగా సోమవారం శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని 121కూకట్ పల్లి డివిజన్ లోని ప్రగతీ నగర్ లలో శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్ ఆదేశానుసారం ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టుముక్కల వెంకటేశ్వర రావు పాల్గొని చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈకార్యక్రమంలో ప్రగతీ నగర్ కాంగ్రెస్ నాయకులు మాచర్ల విష్ణు, శ్రీరాములు వెంకటేష్, శంకర్రావు, శ్రీనివాస్ ముదిరాజ్, రఘు గౌడ్, బాలరాజు నాగేందర్, వాణి, బ్రహ్మం, త్రిమూర్తులు మరియు డివిజన్ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ స్కూల్ ఆఫ్ సక్సెస్ పాఠశాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సొంటిరెడ్డి పున్నారెడ్డి




**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 29(ప్రజా జ్యోతి )** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం 125 డివిజన్ గాజులరామారం చంద్రగిరి నగర్ చౌరస్తాలో నవాబ్ స్థాపించినటువంటి హైదరాబాద్ స్కూల్ ఆఫ్ సక్సెస్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు సొంటిరెడ్డి పున్నారెడ్డి . ఈ కార్యక్రమంలో ఆయన సభాముఖంగా మాట్లాడుతూ నవాబ్ తనకు మంచి మిత్రుడు అని శ్రేయోభిలాషి అని తెలియజేస్తూ ఆయన నూతనంగా ప్రారంభించినటువంటి హైదరాబాద్ స్కూల్ ఆఫ్ సక్సెస్ ఎంతో విజయవంతంగా కొనసాగాలని తెలియజేస్తూ అలాగే రాబోయే రోజుల్లో మరెన్నో బ్రాంచ్ లు ఓపెన్ చేయాలని మనసారా కోరుకుంటున్నట్లు తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ జయశంకర్ నగర్ ప్రెసిడెంట్ తిరుపతిరెడ్డి 125 డివిజన్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు అన్వర్ పవన్ తదితరులు పాల్గొనడం జరిగినది

## కార్మికుడికి రావలసిన ఏడు సంవత్సరాల గ్రాడ్యుయేట్ ఇప్పించిన బిఆర్‌టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్



**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 29(ప్రజా జ్యోతి )** కుత్బుల్లాపూర్ గాంధీనగర్ ఇండస్ట్రీ ఏరియాలో "శ్రీ సెవియర్ సోలార్ ప్రైవేట్ లిమిటెడ్" కంపెనీలో సతీష్ అనే కార్మికుడు గత ఏడు సంవత్సరాల నుంచి పనిచేసేవారు, కొన్ని అనివార్య కారణాలవల్ల కంపెనీ మానేయడం జరిగింది... సతీష్ అనే కార్మికుడికి రావాల్సిన గ్రాడ్యుయేట్ ఇవ్వకపోవడంతో పలుమార్లు కంపెనీ యజమాన్యాన్ని అడిగి విసుగు చెందిన కార్మికుడు తనకు తెలిసిన వారి ద్వారా బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ గురించి తెలుసుకొని తన ఆఫీస్ వద్దకు వచ్చి తనకు జరిగిన అన్యాయం గురించి వివరించారు..వెంటనే స్పందించిన కార్మిక నాయకుడు రవిసింగ్ హుటాహుటిన కంపెనీ వద్దకు బయలుదేరి కంపెనీ యజమాన్యంతో పలుమార్లు చర్చించి కార్మికుడికి రావలసిన ఏడు సంవత్సరాల గ్రాడ్యుయేట్ ఇప్పించారు... కార్మికుడు సతీష్ మాట్లాడుతూ నాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవిసింగ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు..ఈ కార్య క్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, ప్రేమ్, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ పూర్తి మద్దతు బిజెపి కె



**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 29(ప్రజా జ్యోతి )** భారతీయ జనతా పార్టీ అభ్యర్థి ఈటెల రాజేందర్ గెలుపు కోసం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మండల్ నాగులూరు గ్రామంలో ఎమ్మార్పీఎస్ నాయకుల ప్రచారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఉపాధ్యక్షులు రాసమల్ల యాదగిరి మాదిగ మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు ఈటల రాజేందర్ గెలుపు కోసం ప్రచారం చేస్తామని ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వర్గాలు తమ అమూల్యమైన ఓటు బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్ అత్యధిక మెజార్టీతో గెలిపించాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా సీనియర్ నాయకులు అధికార ప్రతినిధి సిలివేరు శ్రీనివాస్ మాదిగ జిల్లా యువసేన ప్రధాన కార్యదర్శి ఇసురం రమేష్ మాదిగ గడ్డం కురుమయ్య నిరంజన్ అరుణ సుమలత మరియు నాగులూరు బిజెపి నాయకులు తుడం సాయిరాం ఈ శరత్ కుమార్ ఎస్ వెంకటేష్ టి ప్రదీప్ ఈ రాము తదితరులు పాల్గొన్నారు

# కన్నుల పండువగా మల్లన్న స్వామి కళ్యాణం

### – పెద్ద ఎత్తున సాంస్కృతిక కార్యక్రమాలు, బోనాల ఉత్సవాలు

**యాచారం, ఏప్రిల్ 29 (ప్రజాజ్యోతి):** మండల పరిధిలోని నజ్దిక్ సింగారంలో మల్లికార్జున స్వామి ఆలయ ప్రారంభోత్సవం సందర్భంగా గొల్ల కేతమ్మ శ్రీ భ్రమరాంభ సమేత శ్రీ మల్లన్న స్వామి, శ్రీ ఎల్లమ్మ దేవత, శ్రీ చౌడమ్మ దేవతల విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవంలో భాగంగా సోమవారం మల్లన్న స్వామి కళ్యాణం కన్నుల పండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా ధ్వజస్తంభ ఆరోహణ, బోనాల ఉత్సవాలు చివరి రోజు మంగళవారం ముగిశాయి. గ్రామంలో మల్లన్న స్వామి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం రాత్రి సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టి పెద్ద ఎత్తున ఉత్సవాలు నిర్వహించారు. ఉత్సవాల్లో ఆ గ్రామాలలో నుంచి ప్రజల భక్తులు పాల్గొని బోనాలను తిలకించారు. కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ అరుణ పాండురంగారెడ్డి, బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ వన్నవాడ రవీందర్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ వరప్రసాద్ రెడ్డి, లక్ష్మణ్, జంగయ్య యాదవ్, రాజు యాదవ్, శ్రీశైలం యాదవ్, జగదీష్, దార గణేష్, చిత్తారి, పవన్ సాయి తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ బీఆర్ఎస్ పార్టీలకు ఓటుతో బుద్ధి చెప్పాలి

### – చేవెళ్ల ఎంపీగా కొండ విశ్వేశ్వర్ రెడ్డిని గెలిపించుకుందాం

### – చేవెళ్ల ఎంపీపీ విజయలక్ష్మి రమణారెడ్డి, మండల అధ్యక్షుడు పాండురంగారెడ్డి





**చేవెళ్ల ఏప్రిల్ 29(ప్రజా జ్యోతి):** రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ బీఆర్ఎస్ పార్టీలకు ప్రజలంతా ఓటుతో బుద్ధి చెప్పాలని చేవెళ్ల ఎంపీపీ విజయలక్ష్మి రమణారెడ్డి, మండల అధ్యక్షుడు పాండు రంగారెడ్డి అన్నారు. సోమవారం చేవెళ్ల మండలం పరిధిలో మండల ప్రధాన కార్యదర్శి అనంతరెడ్డి ఆధ్వర్యంలో ఉరెళ్ళ, ఎన్కేపల్లి ఎక్స్ రోడ్, ముడిమ్యాల గ్రామాలలో కొండ విశ్వేశ్వర్ రెడ్డి గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ప్రపంచంలో శక్తివంతమైన నాయకుడు మోడీ అని అన్నారు. దేశ రక్షణ ప్రజ సంక్షేమం మోడీ తోనే సాధ్యమన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలంతా మరోసారి మోడీ ప్రధానిగా కావాలని కోరుకుంటున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి రాష్ట్రంలో పాలనచేతకావడం లేదన్నారు. బిఆర్ఎస్ అంటేనే అవినీతి పాలన అన్ని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలంతా కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీలకు ఓటుతో బుద్ధి చెప్పాలన్నారు. చేవెళ్ల ప్రాంత సమస్యల పట్ల అవగాహన కలిగిన వ్యక్తి కొండ విశ్వేశ్వర్ రెడ్డి. ప్రజా సమస్యల కొరకు నిరంతరం కృషి చేస్తారని అన్నారు. బిజెపి అనుబంధ సంఘాల నాయకులంతా కొండ గెలుపు కోసం సైనికుల పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మల్లారీ వైభవ్ రెడ్డి, శేఖర్ రెడ్డి, శర్వ లింగం, శ్రీనివాస్, కృష్ణ గౌడ్ నితీష్ రెడ్డి, అశోక్, సామ కృష్ణారెడ్డి, అల్లాడ శ్రీనివాస్ రెడ్డి, ప్రకాష్, గాజుల గూడెం శ్రీనివాస్ రెడ్డి, జయసింహారెడ్డి, అభిలాష్, యాదయ్య, కరుణాకర్, వెంకటేష్, మహేందర్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, మిట్టు, వివిధ గ్రామాల బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు

# మోడీ సభను విజయవంతం చేద్దాం

### – పట్టణ బిజెపి అధ్యక్షులు గోపనపల్లి శివశంకర్

**అందోల్, ఎప్రిల్29 (ప్రజాజ్యోతి):** మంగలవారం సాయంత్రం జరిగే మోడీ సభను విజయవంతం చేయాలని జోగిపేట పట్టణ బిజెపి అధ్యక్షులు గోపనపల్లి శివశంకర్ పిలుపునిచ్చారు. జహీరాబాద్ పార్లమెంటు పరిధిలో అందోల్ నియోజకవర్గం అల్లాదుర్గ్ ఐబి చౌరస్తా వద్ద భారతీయ జనతా పార్టీ నిర్వహిస్తున్న భారీ భహిరంగ సభకు దేశ ప్రధాని మోడీ వస్తున్నారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు శివశంకర్ మాట్లాడుతూ మోడీ సభను విజయవంతం చేయడానికి కార్యకర్తలు, నాయకులు, అభిమానులు, మోడీ గారి భక్తులు, పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని మోడీ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. జహీరాబాద్, మెదక్ పార్లమెంటు అభ్యర్థుల గెలుపు లక్ష్యంగా అల్లాదుర్గ్ ఐబి చౌరస్తా వద్ద కనీవినీ ఎరుగని రీతిలో జరిగే భారీ భహిరంగ సభకు ప్రతీ ఒక్కరు తప్పక తరలిరావాలని కోరారు. దేశం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని మరోమారు మోడీ ప్రధాని కావడం ద్వారా భారత్ ప్రపంచంలో అగ్రగామిగా నిలుస్తుందన్నారు. మోడీ గారు తలపెట్టిన అభివృద్ధి యజ్ఞంలో మనమంతా సమిధలుగా నిలవాలని అన్నారు. దేశ సేవకుడు నిరంతర సాధకుడు మన మోడీ గారు మన నియోజకవర్గానికి వస్తున్న సందర్భంగా మనమంతా ఆయనకు సాదర స్వాగతం పలకాలని నేడు జరిగే భారీ భహిరంగ సభను మనమంతా కలిసి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.



# పాలమూరులో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం

– కేశంపేట్ జడ్పీటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి

– జేపీ దర్గా,ఎస్ బి పల్లి, సిద్ధాపూర్ లో ప్రచారంలో పాల్గొన్న జడ్పీటిసి

– హాజరైన తాజా మాజీ సర్పంచ్ అంబటి ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎల్లారం శేఖర్ రెడ్డి





**కొత్తూరు ఏప్రిల్ 29 (ప్రజా జ్యోతి)** జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో పాలమూరు గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని కేశంపేట్ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి సూచించారు.సోమవారం షాద్నగర్ నియోజకవర్గంలోని కొత్తూరు మండలంలో జేపీ దర్గా,ఎస్బి పల్లి,సిద్ధాపూర్ గ్రామాలలో తాజా మాజీ సర్పంచ్ అంబటి ప్రభాకర్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎల్లారం శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచార కార్యక్రమం జోరుగా నిర్వహించారు.ఈ సందర్భంగా జడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజలకు 6 గ్యారంటీ పథకాలను అందిస్తున్నామన్నారు.కాంగ్రెస్ గెలుపు కోసం ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడి పని చేయాలని పిలుపునిచ్చారు. పాలమూరు ఎంపీ అభ్యర్థి చల్ల వంశీ చందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు హరినాథ్ రెడ్డి,మాజీ సర్పంచ్ జాండగూడెం సుదర్శన్ గౌడ్, తాజా మాజీ ఉప సర్పంచ్ దయానంద్ గుప్తా, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎస్బి పల్లి సురేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కొత్తూరులో రూ.34 లక్షలు పట్టివేత

– నగదు జిల్లా గ్రీవెన్స్ సెల్‌కు తరలింపు

– వివరాలు వెల్లడించిన కొత్తూరు సిఐ నరసింహారావు వెల్లడి



**కొత్తూరు ఏప్రిల్ 29 (ప్రజా జ్యోతి)** కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని కట్టెల మిషిన్ షాద్ నగర్ వెళ్లే పాత జాతీయ రహదారి పై కొత్తూరు పోలీసులు ఎస్ ఎఫ్ టి టీం ఆధ్వర్యంలో రూ.34 లక్షలు పట్టుకున్నారు.కొత్తూరు ఎస్సై జి శ్రీనివాస్ వివరాల ప్రకారం.. సోమవారం మధ్యాహ్నం కొత్తూరు నుండి షాద్ నగర్ వైపు వెళ్తున్న సిఎంఎస్ ( బ్యాంకు నుండి డబ్బులు తీసుకెళ్లే) వాహనంపై అనుమానం రావడంతో ఆపి తనిఖీ చేశారు.అందులో రూ.34 లక్షల రూపాయలు దొరికాయి. కొత్తూరు నుండి వికారాబాద్ కు తరలిస్తున్నట్టు తెలిసింది.నగదు తరలించే వాహన నెంబరు మరియు బ్యాంకు వారు చూపిన రసీదు నందున వాహన నెంబర్లు వేరువేరున ఉన్నందున అనుమానం కలిగి అట్టి నగదుకు సంబంధించి సరైన పత్రాలు చూపకపోవడంతో రూ.34 లక్షలను డిస్టిక్ గ్రీవెన్స్ కమిటీకి పంపడం జరుగుతుందని పోలీసులు తెలిపారు.

# కురుమ ఆత్మీయ సమ్మేళనం

– చేవెళ్ల మండలం నుంచి తరలిన కురుమ సోదరులు






**చేవెళ్ల ఏప్రిల్ 29(ప్రజా జ్యోతి):** హైదరాబాద్ గాంధీభవన్ లో జరిగిన కురుమల ఆత్మీయ సమ్మేళనంకు చేవెళ్ల మండలం నుంచి కురుమ సోదరులు ఎర్ర గోపాల్ యాదవ్ ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో తరలి వెళ్లారు. కురుమల ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్య అతిథులుగా హాజరైన మంత్రి పొన్నం ప్రభాకర్ కురుమ సంఘం సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కురుమ సోదరులు కాంగ్రెస్ పార్టీని ఆదరించి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించడంలో ముఖ్య భూమిక పోషించాలని పిలుపునిచ్చారు. అనంతరం కురుమ సంఘం నాయకులు మంత్రిని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ను మర్యాదపూర్వకంగా కలిశారు.

## స్వతంత్ర అభ్యర్థి వైష్ణవి ప్రసాద్‌కు పిల్లనగ్రోవి గుర్తు కేటాయింపు





**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 29(ప్రజా జ్యోతి )** మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం నుండి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న వైష్ణవి ప్రసాద్ కు పిల్లనగ్రోవి ఎన్నికల గుర్తుగా కేటాయించడం పట్ల శ్రీ గాయత్రీ బ్రాహ్మణ సేవ సంఘం అధ్యక్షుడు గోగులపాటి కృష్ణమోహన్ హర్షం వ్యక్తం చేశాడు. గతంలో గెలిచినా ఎంపీ అభ్యర్థులు ఎవ్వరు ప్రజలకు అందుబాటులో లేరని, సాధారణ వ్యక్తులు కూడా అందలం ఎక్కే విధంగా, అందరికి ఎల్లవేళలా అందుబాటులో ఉండే సౌమ్యుడు సామాన్యుడు అయినటువంటి వైష్ణవి ప్రసాద్ గెలుపు కోసం తాము శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని ఆయన అన్నారు. బ్రహ్మశ్రీ పత్రీజీ స్థాపించిన పిరమిడ్ పార్టీ బలపరుస్తున్న స్వతంత్ర అభ్యర్థి వైష్ణవి ప్రసాద్ పిల్లనగ్రోవి గుర్తుపై కులమతాలకు అతీతంగా ప్రతీఒక్కరు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఈ సందర్భంగా ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.

## చేవెళ్ల కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డికి మద్దతుగా షాబాద్

### మండల కేంద్రంలోని అంతారం, మిదెంగూడ, నరెడ్ల గూడ, గ్రామాలలో జోరుగా ఇంటి ఇంటి ప్రచారం



**షాబాద్ ప్రజా జ్యోతి (29.04.2024)** చేవెళ్ల కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డికి మద్దతుగా షాబాద్ మండల కేంద్రంలోని అంతారం, మిదెంగూడ, నరెడ్ల గూడ, గ్రామాలలో జోరుగా ఇంటి ఇంటి ప్రచారం,ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు పీసీసీ సెక్రెటరీ సురేందర్ రెడ్డి,ఎంపీటీసీ కుమ్మరి చెన్నయ్య, షాబాద్ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు పల్లాటి అశ్విని,షాబాద్ మాజీ సర్పంచ్ తమ్మలి రవీందర్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వేణుగోపాల్, మంగలి చెన్నయ్య, బంధయ్య, మద్దూర్ మల్లేష్, కిసాన్ సేల్ మండల అధ్యక్షులు వెంకట్ రెడ్డి,షాబాద్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా సమీర్,నర్సింలు, మాజీ సర్పంచులు సతయ్య,ఆర్ శేకర్.తొంట వెంకటయ్య, తొంట రాములు,రవీందర్ రెడ్డి,మన్మర్రి మాజీ సర్పంచ్ సత్యనారాయణ,అడ్వకేట్ నర్సింలు, రాంచెంద్రయ్య,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు



# ప్రచారంలో దూకుడు పెంచిన కాంగ్రెస్

– కొత్తూరు మండలంలో గ్రామాల వారిగా బాధ్యతలు

– ప్రచారంలోనూ ప్రజాభిప్రాయ సేకరణ

– కొత్త ఒరవడికి నాంది పలికిన రేవంత్ రెడ్డి సర్కార్





**కొత్తూరు ఏప్రిల్ 29 (ప్రజా జ్యోతి)** కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో దూకుడు పెంచింది. పోలింగ్ సమయం సమీపిస్తున్న నేపథ్యంలో తమదైన శైలిలో ఓటర్లను ఆకట్టుకునేందుకు కృషి చేస్తోంది. ఇందులో భాగంగానే ప్రజల అవసరాలను గుర్తించే పని పెట్టుకుంది. తద్వారా ఐదేళ్ల భవిష్యత్ ప్రణాళికను రచించాలని అనుకుంటోంది. క్షేత్రస్థాయిలో ప్రచారంతోపాటు ప్రజాభిప్రాయ సేకరణతో కొత్త ఒరవడికి నాంది పలికింది రేవంత్ సర్కార్..

**గ్రామాల వారిగా ఇన్చార్జులు..**

కొత్తూరు మండలంలోని గ్రామాలను 7 భాగాలుగా విభజించి ఒక్కో భాగంలోని గ్రామాలు,వార్డులకు ఎన్నికల బాధ్యులను నియమించారు. ఇన్ముల్ నర్వ, తీగాపూర్, గూడూరు గ్రామాలకు ఎస్బిపల్లి మాజీ సర్పంచ్ అంబటి ప్రభాకర్ ను నియమించగా.. మల్లాపూర్, మల్లాపూర్ తాండ, మక్తగూడ గ్రామాలకు పార్టీ మండల అధ్యక్షుడు హరినాథ్ రెడ్డి,పెంజర్ల, ఎస్బిపల్లి, కోడిచెర్ల గ్రామాలకు గూడూరు మాజీ ఉపసర్పంచ్ దయానంద్ గుప్త, సిద్దాపూర్, వైఏంతండా, కొడిచెర్ల తండాలకు ఇన్ముల్ నర్వకు చెందిన శంకర్ నాయక్ ను నియమించారు. మున్సిపాలిటీ పరిధిలోని 1, 2, 3, 12 వార్డులకు కె.శివ, 4, 5, 6, 7 వార్డులకు ఇందూరి శ్రీనివాస్, 8, 9, 10, 11 వార్డుల బాధ్యతలను జనార్దన్ చారికి అప్పగించారు. వీరందరినీ సమన్వయం చేసేందుకు మండల స్థాయిలో కేశంపేట జడ్పిటిసి తాండ్ర విశాల రెడ్డి నేతృత్వం వహించనున్నారు.

**ప్రచారంతోపాటు సమస్యలపై సర్వే**

కాంగ్రెస్ పార్టీ అధికార పగ్గాలు చేపట్టిన కొద్ది రోజులకే పార్లమెంట్ ఎన్నికల రావడంతో పరిపాలనలో కొంత స్తబ్దత ఏర్పడింది. 6 గ్యారంటీల్లో ఐదు గ్యారంటీలు అమలుపరచగా మిగిలిన హామీల అమలులో జాప్యానికి గల కారణాలను వివరిస్తూ నేతలు ప్రచారం సాగిస్తున్నారు. ఇందులో భాగంగానే రాష్ట్ర నాయకత్వం సూచన మేరకు క్షేత్రస్థాయిలో ప్రజల అవసరాలను గుర్తించేందుకు ఒక ప్రొఫార్మా తయారు చేసి అందించారు. రేషన్ కార్డులు, పెన్షన్లు తదితర అంశాలను ఇందులో పొందుపరిచారు. దీని ద్వారా గ్రామాల్లో స్థానిక అవసరాలు, సమస్యలపై ఒక అవగాహన ఉండనుందని చెబుతున్నారు.

**జోడేడ్లతో సమస్యలు లేని ప్రయాణం**

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టింది.. కేంద్రంలోనూ కాంగ్రెస్ అధికారంలోకి వస్తే పాలన మరింత సులభతరం అవుతుందని నేతలు ప్రచారం చేస్తున్నారు. సంక్షేమ పథకాల అమలు, కేంద్రం నుండి పెద్ద మొత్తంలో నిధులు విడుదల అవకాశం ఉంటుందని పేర్కొంటున్నారు. ఉదయం సాయంత్రం వేళల్లో ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలు పంచుతూ ప్రచారం సాగిస్తున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సుదర్శన్ గౌడ్,ఎస్బ పల్లి సురేష్,ఎల్లారం శేఖర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ విధులకు ఆటంకం కలిగిస్తే కఠిన చర్యలు

– వికారాబాద్ జిల్లా ఎస్పీ కోటిరెడ్డి



**వికారాబాద్ ప్రతినిధి,ఏప్రిల్29(ప్రజా జ్యోతి):** ధారూర్ మండలం, హరిదాసు పల్లి గ్రామానికి చెందిన గట్టపల్లి రాజు అనే యువకుడు తమ నాన్న చనిపోయిన కేసులో పోలీస్ అధికారులు తమకు న్యాయం చేయడం లేదని డిఎస్పి, ఎస్పీలకు ఫిర్యాదు చేసినా స్పందించడం లేదని, ఇంకా నిందితులను ఎందుకు ఆరెస్ట్ చేయడం లేదని ఆరోపణలు చేస్తూ వికారాబాద్ డిఎస్పి కార్యాలయం ముందు సోమవారం తనపైన పెట్రోల్ పోసుకొని బెదిరించి చేసిన ఆరోపణలలో ఎలాంటి నిజం లేదని వికారాబాద్ జిల్లా ఎస్పి కోటిరెడ్డి తెపిపారు. గట్టపల్లి రాజు వాళ్ళ నాన్న చనిపోయిన కేసు దర్యాప్తు దశలో ఉందని, కేసు దర్యాప్తు పూర్తిగా న్యాయపరంగా, నిష్పక్షపాతంగా కొనసాగుతుందని చెప్పారు. పిర్యాదుదారులు ఎలాంటి అపోహలకు నమ్మవద్దని గట్టపల్లి రాజు అనే యువకుడు పోలీస్ అధికారులపైన చేస్తున్న ఆరోపణలు నిరాధారమైనవని, పోలీస్ అధికారులపైన నిరాధరమైన ఆరోపణలు చేయడం సరికాదన్నారు. ఎవరైనా పోలీస్ అధికారులను ఇబ్బందులకు గురిచేరిన, విధులకు ఆటంకం కల్గించిన వారిపైన చట్టప్రకారం కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు.

# 33 ఏళ్ల తర్వాత కాంగ్రెస్ పార్టీకి పూర్వవైభవం రాబోతుంది

– ఇదే స్ఫూర్తితో మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధును గెలిపిద్దాం

– బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లో చేరిన నాయకులు



**సిద్ధిపేట ప్రతినిధి ప్రజాజ్యోతి :** దేవుడు వరమిచ్చినట్లుగా కాంగ్రెస్ రాబోయే రోజుల్లో త్వరలోనే బిఆర్ఎస్ పార్టీని బొంద పెడతామని సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ పూజల హరికృష్ణ. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అత్తు ఇమాములు అన్నారు. సిద్ధిపేట పట్టణంలోని రెండవ వార్డుకు చెందిన బిఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి రాజిరెడ్డి తన అనుచరులతో కలిసి కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో పూజల హరికృష్ణ అత్తు ఇమామ్ ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిద్ధిపేటలో కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవం కనిపిస్తుందని అన్నారు. సిద్ధిపేటలో మదన్మోహన్ తర్వాత కాంగ్రెస్ పార్టీనే నమ్ముకుని నాయకులు కార్యకర్తలు ఉన్నారని అన్నారు. వారందరి కోసం సిద్ధిపేటలో నియోజకవర్గ ఇన్చార్జిగా కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవం కోసం కృషి చేస్తున్నదని అన్నారు. కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటామని అన్నారు. సిద్ధిపేట క్యాంపు కార్యాలయానికి ప్రజలు వివిధ అధికారులు వచ్చి సమస్యలు విన్నవించుకుంటున్నారని వాటన్నిటిని సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని అన్నారు. పార్లమెంట్ ఎన్నికలు ఉన్నందున మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధును గెలిపించుకొని సీఎం రేవంత్ రెడ్డికి కానుకగా ఇద్దామని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులు కార్యకర్తలు చిత్తశుద్ధితో పనిచేసే ఇదే స్ఫూర్తిని పార్లమెంటు ఎన్నికల్లో కొనసాగిద్దామని అన్నారు. నాయకులకు కార్యకర్తలకు అండగా ఎల్లప్పుడూ సేవలు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బొమ్మల యాదగిరి దేవులపల్లి యాదగిరి మార్క సతీష్ గౌడ్ తప్పేట శంకర్ రెండో వార్డ్ అధ్యక్షులు నాయిని సాయి మల్లు మహిళా సంఘం అధ్యక్షురాలు రాజమణి కౌన్సిలర్స్ బుచ్చిరెడ్డి సాకి ఆనంద్. రెండో వాడి ఇంచార్జ్ కుమార్. శ్రీనివాస్ గౌడ్ రాజ్ బహదూర్. సాంబమూర్తి నాయిని నరసింహారెడ్డి కలేమ్ముద్దీన్ . వహీద్ ఖాన్ చంద్ వహాబ్ గయాజుద్దీన్ ఎల్లవా బీజనీ .దాస అంజయ్య. బిల్లా ఇస్తారి మోత్కూరి శ్రీనివాస్ బాలమల్లు యాదగిరి బెల్ల సుధాకర్ సంతోష్ బాల్నర్సు యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# రేణుక ఎల్లమ్మ తల్లికి బోనాలు సమర్పణ

– ఆకట్టుకున్న శివసత్తుల పూణకాలు, పోతురాజు విన్యాసాలు

– గ్రామంలో నిర్విఘ్నంగా ముగిసిన ప్రతిష్ట వేడుక





**అందోల్, ఎప్రిల్29 (ప్రజాజ్యోతి):** కన్సాన్ పల్లి గ్రామంలోని ఎల్లమ్మ ఆలయంలో ఆదివారం ప్రతిష్ట వేడుక జరగ్గా సోమవారం రేణుక ఎల్లమ్మ తల్లికి భక్తులు భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించారు. అనంతర ఆలయంలో జరిగిన కల్యాణ ఉత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కమనీయమైన కల్యాణ వేడుకను కళ్లారా వీక్షించి పరవశులైనారు. కల్యాణానికి ముందు గ్రామంలో బోనాల ఊరేగింపు జరిగింది. భోనాల ఊరేగింపులో మ్రోగిన డప్పు చప్పుల్లకు, డోలు వాయిద్యాలకు అనుగుణంగా సాగిన శివసత్తుల పూనకాలు, పోతురాజుల విన్యాసాలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. గౌడ సామాజిక వర్గీయులు వారి వారి ఇల్లనుండి అమ్మవారికి బోనాలు ఊరేగింపుగా తీసుకువెళ్లి అమ్మవారికి భక్తిశ్రద్ధలతో సమర్పించారు. అనంతరం ఆలయంలో పండితుల సమక్షంలో కళ్యాణం జరిపించారు. ప్రతిష్ట ఉత్సవాల వేడుకలకు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు తరలి రావడంతో గ్రామంలో సందడి వాతావరణం నెలకొని జాతర ఉత్సవాల వేడుక ఘనంగా జరిగింది. శుక్రవారం మొదలైన అమ్మవారి ప్రతిష్ట వేడుక ఉత్సవాలు సోమవారం బోనాలు సమర్పణ, అమ్మవారి కల్యాణ వేడుకతో ప్రతిష్ట ఉత్సవాలు ఘనంగా ముగిసాయి.

# వేసవిలో ప్రజలకు త్రాగునిటీసమస్యలు తలెత్తకుండా చూడాలి

– తోగుట ఎంపీపీ గందారి లత నరేందర్ రెడ్డి

**తోగుట ఏప్రిల్ 29 (ప్రజా జ్యోతి) :**వేసవిలో ప్రజలకు త్రాగనిటీ సమస్యలు తలెత్తకుండా చూడాలని తోగుట ఎంపీపీ గంధరి లత నరేందర్ రెడ్డి అన్నారు సోమవారం రోజున మండల పరిషత్ సమావేశం జరిపారు .ఈ సందర్భగా వారు మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు సమస్యలు తలెత్తకుండా చూడాలని.ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులకు సైతం తాగునీటి సమస్య రాకుండా చూడాలని అధికారులను కోరారు. అనంతరం బదిలీపై వెళ్లిన సూపర్డెంట్ శ్రీనివాస్ ను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాస్ రెడ్డి.వైస్ ఎంపీపీ శ్రీకాంత్ రెడ్డి. ఎంపీటీసీ వేల్పుల స్వామి ముదిరాజ్. కో ఆప్షన్ సభ్యుడు ఎండీ కలిమ–ుద్దీన్. మాష్టి సుమలత కనకయ్యా ముదిరాజ్.సూతారి లత రమేష్.తో అధికారులు పాల్గొన్నారు.

# "మీ గొంతై ఉంటా.. మిమ్మల్ని కాపాడుకుంటా"

– నీలం మధు – పర్సంటేజీల సీఎం కేసిఆర్

– లిక్కర్ స్కామ్‌లో కవిత– షాడో ముఖ్యమంత్రి కేటీఆర్





**ప్రజా జ్యోతి, సిద్ధిపేట, కొండపాక / కుకునూరు పల్లి :** ముఖ్యమంత్రి పీఠంపై దళితుడిని కూర్చోబెడతానని చెప్పి కల్వకుంట్ల దొర కూర్చున్నారని, ముఖ్యమంత్రిగా తొమ్మిదేళ్లు తెలంగాణను పాలించి కనీసం ఒక్కరోజు కూడా గజ్వేల్ నియోజకవర్గంలో రోడ్లు కూడా పూర్తి చేయని నాయకుడు కేసీఆర్ అని, అందుకే ప్రజలు బీఆర్ఎస్ పార్టీని బొంద పెట్టారని దేవాదాయ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నీలం మధుకు మద్దతుగా కొండపాక, కుకునూరు పల్లి మండలాల్లో సోమవారం మాజీ ఎమ్మెల్యేలు మైనంపల్లి హనుమంతరావు, నర్సారెడ్డి లతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజల కోసం కాకుండా పర్సెంటేజ్ ల కోసం పనిచేసిన పార్టీ బీఆర్ఎస్ పార్టీ అని, లిక్కర్ స్కాంతో తెలంగాణ ప్రజలను మద్యం మహమ్మారికి బానిసలను చేసి తెలంగాణ ఆడబిడ్డల పుస్తెలు తెంపిన ఘనత కెసిఆర్ కుటుంబానికే దక్కిందన్నారు. ఒక ముఖ్యమంత్రి ఎలా ఉండాలో రాజశేఖర్ రెడ్డి చూస్తే తెలుస్తుందని, ఎలా ఉండకూడదో కేసీఅర్ ని చూస్తే సరిపోతుందన్నారు. తెలంగాణ తనదన్నట్లు షాడో ముఖ్యమంత్రిగా వ్యవస్థను నడిపించిన వ్యక్తి కేటీఆర్ అని, అవినీతితో కోట్లు సంపాదించిన ఘనత కేటీఆర్ కే దక్కిందన్నారు.

**సీత లేకుండా అయోధ్యలో రాముడు**

గతంలో దుబ్బాక ఎమ్మెల్యేగా గెలిచిన రఘునందన్ రావు ఎన్ని నిధులు తెచ్చారో ప్రజలకు చూపించాలని డిమాండ్ చేశారు. బీజేపీ మళ్లీ అధికారంలోకి వస్తే మోదీ రిజర్వేషన్లు ఎత్తివేస్తానని అంటున్నారని...అలా చేస్తే మన పిల్లల భవిష్యత్తు ఏంటి అని ప్రశ్నించారు. ఓట్ల కోసం బీజేపీ దేవుళ్ళను వాడుకుంటోందని, మోదీ అయోధ్యలో సీతాదేవి లేకుండా బాల రాముని విగ్రహం మాత్రమే కట్టారని అది అరిష్టమని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

**ఎన్నికలు పూర్తి అయ్యాక వడ్లకు బోనస్**

4 నెలల్లో ఐదు గ్యారెంటీలను నెరవేర్చామని, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించామని, 200 యూనిట్ల లోపు ఉచిత కరెంటు కూడా అందజేస్తున్నామని, 500 కే గ్యాస్ సిలిండర్ ఇస్తున్నామని.. ఎలక్షన్ కోడ్ ఉండటం వల్ల వడ్లకు బోనస్ ఇవ్వలేక పోయామని.. ఎలక్షన్లు పూర్తి అయ్యాక వడ్లకు బోనస్ ఇస్తామని స్పష్టం చేశారు. 9 ఏళ్లు అధికారంలో ఉండి కూడా బీఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగ భృతి ఇవ్వలేదని, మూడు ఎకరాలు దళితులకు ఇస్తామని మాట తప్పారని, డబుల్ బెడ్ రూమ్ లు కనిపించడమే లేదని ఇప్పటికి కూడా ఇందిరమ్మ ఇండ్లే గ్రామ గ్రామాన కనిపిస్తున్నాయని పేర్కొన్నారు.

**బీసీ బిడ్డగా నన్ను ఆదరించండి: నీలం మధు**

పేదింటి బలహీన వర్గానికి చెందిన బీసీ బిడ్డకు ఎంపీగా అవకాశం కల్పించిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, బీసీ బిడ్డగా తనను ఆదరించి చేయి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని మెదక్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నీలం మధు ఓటర్లను కోరారు. తనను గెలిపిస్తే "గొంతై ఉంటా.. మిమ్మల్ని కాపాడుకుంటా" అని ఓటర్లను వేడుకున్నారు. త్వరలోనే ఉపాధి హామీ కూలీలకు 400 రూపాయలు చెల్లించడానికి కృషి చేస్తామన్నారు. పేదలకు అసైన్ ల్యాండ్, లవన్ పట్టాలను అందించిన ఘనత కాంగ్రెస్కే దక్కిందని తెలంగాణ ఇచ్చిన సోనియమ్మకు మెదక్ ఎంపి స్థానం గెలిచి బహుమతిగా ఇద్దామని ప్రజలకు తెలిపారు. ఎంపీ నిధుల నుంచి ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తానని కెసిఆర్ ఎమ్మెల్యేగా ఉన్నప్పటికి ఇక్కడి ప్రజలకు అందుబాటులో లేని నాయకుడిగా చరిత్రలో మిగిలిపోతారని చెప్పారు. కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి, హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మడుపు భూంరెడ్డి, ఎలక్షన్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆంక్ష రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి అనంతుల నరేందర్, కాంగ్రెస్ పార్టీ కుకూనూరు పల్లి మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, కొండపాక అధ్యక్షుడు లింగారావు, జిల్లా సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు ఆరేపల్లి మహదేవ్, కొండపాక మాజీ సర్పంచ్ చిట్టి మాధురి, కుకునూరు పల్లి మాజీ సర్పంచ్ పోల్కంపల్లి జయంతి నరేందర్, ఎస్సీ సెల్ అధ్యక్షులు మల్లికార్జున్ మాదిగ, దుద్దెడ గ్రామ అధ్యక్షులు పంజ అఖిల్ యాదవ్, గౌడ సంఘం జిల్లా కార్యదర్శి అడ్వకేట్ శ్రీకాంత్, మైనార్టీ సెల్ అధ్యక్షులు ఆరిఫ్, కార్య కర్తలు, ప్రజలు భారీగా పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం





**ప్రజా జ్యోతి, సిద్ధిపేట, కొండపాక :** గత పది సంవత్సరాలు ప్రజల అభివృద్ధే ధ్యేయంగా పనిచేసిన కేసీఆర్ కే మహిళలు, ప్రజలు మద్దతు తెలుపుతారని గ్రామాల్లో ప్రజలు బీఆర్ఎస్ పార్టీకి ఘన స్వాగతం పలుకుతున్నారని బిఆర్ఎస్ పార్టీ కొండపాక మండల అధ్యక్షుడు నూనె కుమార్ యాదవ్, సిద్దిపేట జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ లక్కిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, తెలంగాణ జాగృతి రాష్ట్ర కార్యదర్శి అనంతుల ప్రశాంత్ తెలిపారు. కొండపాక మండలంలో అంకిరెడ్డిపల్లి దర్గా గ్రామాలలో పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా భారత రాష్ట్ర సమితి పార్టీ అభ్యర్థి బలపరిచిన మాజీ కలెక్టర్ ప్రస్తుత ఎమ్మెల్సీ వెంకట్రాం రెడ్డికి మద్దతుగా బిఆర్ఎస్ పార్టీ కొండపాక మండల అధ్యక్షుడు నూనె కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ రైతుబంధు కోఆర్డినేటర్ రాగాల దుర్గయ్య, మాజీ ఎంపీపీ లు బొద్దుల కనకయ్య, రాధా కిషన్ రెడ్డి, అంకిరెడ్డిపల్లి, దర్గా గ్రామాల బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఫోన్ ట్యాపింగ్‌తో గతంలో బీఆర్ఎస్ గెలవడం జరిగింది

– రేషన్ కార్డులు, పెన్షన్లు ఖచ్చితంగా అమలు చేస్తాం

– ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

– ఎంపీగా గెలిచిన అనంతరం చేర్యాల పట్టణాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తా

– భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్ధి చామల కిరణ్ కుమార్ రెడ్డి





**చేర్యాల ప్రజాజ్యోతి :** పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా చేర్యాల పట్టణంలో శనివారం భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్ధి చామల కిరణ్ కుమార్ రెడ్డి మద్దతుగా కార్నర్ మీటింగ్.పాల్గొన్నారు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే, జనగామ జిల్లా అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ పాలనలో జోకర్ గాళ్ళు,బ్రోకర్ గాళ్ళు ఎక్కువయ్యారు అన్నారు . పల్లా రాజేశ్వర్ రెడ్డి జనగామలో దొంగ ఓట్లతో గెలిచినాడు అని ఆరోపణలు చేశారు.ఫోన్ ట్యాపింగ్ తో,గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం గెలవడం జరిగింది అన్నారు ప్రస్తుతం ఫోన్ ట్యాపింగ్ పై విచారణ కొనసాగుతుందన్నారు. చేర్యాల ప్రజలు డివిజన్ స్థాయి పనులకు వెరే ప్రాంతాలకు వెళ్లడం వల్ల ఇక్కడి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు .తెలంగాణ రాష్ట్ర సాధనలో సోనియాగాంధీ ని ఒప్పించి తెచ్చిన దానిలో తన పాత్ర ఉందన్నారు. త్వరలో రేషన్ కార్డులు,పెన్షన్లు అమలు చేస్తామన్నారు. ఎంపీగా ఉన్న రోజుల్లో ప్రతి గ్రామానికి మంచినీళ్లు కోసం బోరులు వేయడం జరిగింది అన్నారు వృద్ధులకు జనగామ లో అనాథ ఆశ్రమం నిర్మించడం జరిగిందన్నారు.

**ఎంపీగా గెలిచిన అనంతరం చేర్యాల పట్టణాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తా**

**భువనగిరి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి**

ఎంపీగా గెలిచిన అనంతరం చేర్యాల పట్టణాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తా అన్నారు భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి. చేర్యాలను రెవెన్యూ డివిజన్ గా చేయడానికి కృషి చేస్తా అన్నారు .ఆగస్టు 15లోపు సీఎం రేవంత్ రెడ్డి రైతులకు 2లక్షల పంట రుణమాఫీ చేస్తారన్నారు .బిజెపి మాయమాటలు నమ్మవద్దన్నారు .. ప్రజా శ్రేయస్సు కోసం పాలన చేస్తున్న కాంగ్రెస్ పార్టీని నమ్మండి అని ప్రజలను కోరారు

**పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో జనగామ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయలేదు**

**జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి**

పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో జనగామ నియోజకవర్గన్ని అభివృద్ధి చేయలేదని విమర్శించారు, కాంగ్రెస్ పార్టీ జనగామ నియోజకవర్గ ఇన్చార్జ్, జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, జనగామ నియోజకవర్గన్ని రెండు భాగాలు చేసి ఇక్కడి ప్రజలను ఇబ్బందులకు గురి చేశారన్నారు.పొన్నాల, బోయిన్ పల్లి వినోద్ కుమార్ వల్ల చేర్యాల నియోజకవర్గం కనుమరుగైందన్నారు .హైదరాబాద్ లో కేసీఆర్ కుటుంబం 20వేల ఎకరాల భూమి కబ్జా చేశారని ఆరోపించారు..ధనిక రాష్ట్రమన్న తెలంగాణ ఇప్పుడు అప్పుల రాష్ట్రం గా మారింది.అన్నారు స్వాత్రంత్యం వచ్చినాటి నుండి కాంగ్రెస్ ఇచ్చిన ప్రతి హామీ అమలు చేసినది ఇప్పుడు కూడా ఆరు గ్యారెంటీ లను ఖచ్చితంగా అమలు చేస్తాం. అన్నారు.ఈ కార్యక్రమం లో మాజీ ఎమ్మెల్సీ నాగపురి రాజలింగం రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ మండల శ్రీరాములు చేర్యాల పట్టణ చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి కౌన్సిలర్లు,ఇన్నమ్మ, ఆడెపు నరేందర్ ,చెవిటి లింగం మాజీ జెడ్పిటిసి దాసరి కళావతి డాక్టర్ రామగళ్ళ పరమేశ్వర్ ఆడెపు చంద్రయ్య పుర్మా ఆగం రెడ్డి మంచాల చిరంజీవులు దాసరి క్రాంతి పెద్ద ఎత్తున కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి



**పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతిబీ** పెద్ద శంకరంపేట్ మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్త దేవేందర్ నూతన గృహప్రవేశ కార్యక్రమానికి హాజరై వారికి శుభాకాంక్షలు తెలిపారు. గౌరవ నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు భూపాల్ రెడ్డి పాటుగా మండల ఎంపీపీ జగం శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షులు మురళి పంతులు మాణిక్ రెడ్డి తదితరులు ఉన్నారు...

### బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఉపాధి హామీ కూలీలు

## పని చేస్తున్న వారి వద్దకు వెళ్లి ప్రచారం చేసిన బిజెపి నాయకులు

- మెదక్ పార్లమెంట్ అభ్యర్థి రఘునందన్ రావు గెలుపు కోసం కార్యకర్తలం కష్టపడతాం
- రఘునందన్ రావును భారీ మెజార్టీతో గెలిపిస్తాం
- మండల బీజేవైఎం అధ్యక్షులు భాగన్నగారి సుఖేందర్ రెడ్డి
- మండల శక్తి కేంద్ర ఇన్చార్జి అందిపూర్ రాజు గౌడ్



**రాయపోల్ ఏప్రిల్ 29 ప్రజా జ్యోతి** రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో బిజెపి మెదక్ ఎంపీ అభ్యర్థి మాధవనేని రఘునందన్ రావును భారీ మెజార్టీతో గెలిపిస్తామని రాయపోల్ గ్రామ బిజెపి పార్టీ నాయకులు ధీమా వ్యక్తం చేశారు. రాయపోల్ గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులు చేస్తున్న వారి వద్దకు బిజెపి పార్టీ నాయకులు వెళ్లి మాధవనేని రఘునందన్ రావుకు ఓటు వేసి గెలిపించాలని నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధి పనుల గురించి ఉపాధి హామీ కూలీలకు రాయపోల్ మండలం శక్తి కేంద్ర ఇన్చార్జ్ రాజు గౌడ్, బీజేవైఎం మండల అధ్యక్షులు సుఖేందర్ రెడ్డి, రాయపోల్ మండలం దళిత మోర్చా ఉపాధ్యక్షులు పుట్ట కర్ణాకర్ వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశం మొత్తం బిజెపి పార్టీకి పట్టం కడుతున్నారని మూడోసారి నరేంద్ర మోడీ ప్రధానమంత్రి కావడం ఖాయం అన్నారు. మెదక్ నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే రఘునందన్ రావు నువ్వు గెలిపించాలన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు పదవుల కోసం బీఆర్ఎస్, బీఎస్పీ, కాంగ్రెస్ పార్టీలు మారడం జరిగిందని బీఆర్ఎస్ అభ్యర్థి వెంకటరామిరెడ్డి జిల్లా కలెక్టర్ గా ఉండి మల్లన్న సాగర్ కొండపోచమ్మ సాగర్ ప్రాజెక్టుల నిర్మాణంలో రైతులను అరిగోసలు పెట్టి అక్రమంగా భూములు లాక్కొని నట్టేట ముంచిన ఘనత వెంకటరామిరెడ్డి అన్నారు. అలాంటి అభ్యర్థులకు ఓటు వేసి ఎంపీగా గెలిపిస్తే మెదక్ నియోజకవర్గాన్ని తాకట్టు పెడతారని మండిపడ్డారు. రఘునందన్ రావు కమలం పువ్వు గుర్తుకు ఓటేసి గెలిపించి నరేంద్ర మోడీకి బహుమతిగా ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు తిరుపతిరెడ్డి, బూత్ అధ్యక్షులు గడ్డమీద రవి, అరికల కర్ణాకర్, కొంగరి శ్రీకాంత్, బిజెపి కార్యకర్తలు ఇప్ప నాగరాజు, స్వామి, నవీన్, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆశీర్వదించండి పారిశ్రామికంగా అభివృద్ధి చేస్తా

- ప్రధానమంత్రి మోడీ సభను విజయవంతం చెయ్యాలి
- జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ బిజెపి అభ్యర్థి బీబీ పాటిల్





**పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి** మరోసారి ఆశీర్వదించి తనని గెలిపిస్తే ఈ ప్రాంతాన్ని పారిశ్రామిక రంగాల్లో అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని జహీరాబాద్ పార్లమెంటు నియోజకవర్గం బిజెపి అభ్యర్థి బీబీ పాటిల్ అన్నారు... సోమవారం పెద్ద శంకరంపేటలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో చిలపల్లి ఎంపిటిసి దామోదర్.. శివయ్య పల్లి బూరుగుపల్లి టింకటి గ్రామాలకు చెందిన పలువురు యువకులు పేట మండల బిజెపి అధ్యక్షుడు కోణం విఠల్ ఆధ్వర్యంలో బీబీ పాటిల్ సమక్షంలో బిజెపిలో చేరారు.. ఈ సందర్భంగా బీబీ పాటిల్ మాట్లాడుతూ నేడు అల్లాదుర్గంలో నిర్వహిస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బహిరంగ సభను అందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.. మోడీ ఆధ్వర్యంలో కేంద్రంలో మూడోసారి భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వస్తుందన్నారు.. బిజెపితోనే భారతదేశ సుస్థిర అభివృద్ధి సాధ్యమని మూడోసారి బిజెపికి ఓటు వేసి గెలిపించాలన్నారు.. గ్రామీణ ప్రాంతాలలో బిజెపి నాయకులు కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరిస్తూ బిజెపిని గెలిపించాలని పేర్కొన్నారు... ఈ కార్యక్రమంలో మండల బిజెపి నాయకులు మాజీ సర్పంచులు.. సూర్య ప్రకాష్.. సుభాష్ గంగారెడ్డి సాయిలు వెంకయ్య సురేందర్ రెడ్డి సంగమేశ్వర్ మంగలి కృష్ణ.. సురేష్.. సాయిలు. శ్రావణ్ కుమార్, బుగుడాల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ రోడ్ షో

- మీ ఇంటి బిడ్డగా ఆశీర్వదించండి మీతోనే ఉంటా
- మీకు సేవకునిగా పని చేస్తా



**గజ్వేల్,మర్కూక్ ఏప్రిల్,29, (ప్రజాజ్యోతి )** సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం రోడ్ షోలో మెదక్ నీలం మధు ముదిరాజ్ మాట్లాడుతూ పార్లమెంటు సభ్యుడిగా ఒకసారి అవకాశం ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ అభ్యర్థించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం గజ్వేల్ నియోజకవర్గం లోని కొండపాక,కుకునూరు పల్లి, కొడకండ్ల,జగదేవపూర్, మార్కుక్,మండలాల్లో ప్రచారం నిర్వహించారు. చివరగా మర్కుక్ మండలంలో ప్రచారం నిర్వహించారు.ఈ ప్రచారానికి గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి, మాజీ ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ ఎలక్షన్ రెడ్డి పాల్గొన్నారు. ప్రచారంలో భాగంగా మండలంకు రావడంతో డప్పు చప్పులతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ప్రచార రథం లో ఉ ండి అభివాదం చేస్తూ ర్యాలీ నిర్వహించారు.పార్టీ నాయకులు వాహనాలతో ర్యాలీగా వెంట వచ్చారు.ఈ సందర్భంగా నర్సారెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు.దేశంలో పేదల పక్షాన నిలిచేది కాంగ్రెస్ పార్టీ అని గజ్వేల్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి అన్నారు. ఈ దేశానికి ఇందిరమ్మ చేసిన సేవలు ఎన్నో ఉన్నాయని పేర్కొన్నారు.ఆమె ప్రధానిగా ఉన్న సమయంలోనే మెదక్ ప్రాంతానికి ఇండస్ట్రీలు, కంపెనీలను నెలకొల్పి ఉపాధికి బాటలు వేశారన్నారు.బిఆర్ఎస్ బిజెపి.మోసపూరిత మాటలు నమ్మకండి అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధును అత్యధిక మెజారిటీతో గెలిపించాలని నర్సారెడ్డి విజ్ఞప్తి చేశారు.ఆలోచించి ఓటేయండి.మీ ఇంటి బిడ్డ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు పార్లమెంటు ఎన్నికలలో ప్రతి ఒక్కరూ ఆలోచించి ఓటేయాలని మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధు సూచించారు.బిఆర్ఎస్ పాలకులు ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి కూడా అమలు చేసిన దాఖలాలు లేవన్నారు. రాష్ట్రంలో ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన కొనసాగిస్తూ అర్హులైన వారందరికీ పథకాలు అందేలా చూసిందన్నారు.మార్కుక్ లో ఎక్కువశాతం కార్మికులే ఇక్కడ నివసిస్తుంటారని,వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.తనను గెలిపిస్తే ఇక్కడే గ్రామ సభలు ఏర్పాటు చేసి సమస్యల పరిష్కారానికి బాధ్యత తీసుకుంటానన్నారు.ఒక్కసారి ఆలోచన చేసి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు బబ్బురి మల్లేశం గౌడ్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తండా కనకయ్య గౌడ్,ఉ పాధ్యక్షుడు ర్యకం యాదగిరి,పాములపర్తి తాజా మాజీ సర్పంచ్ తిరుమల్ రెడ్డి,పాతూరు సర్పంచ్ అరుణ నర్సింలు, వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఉపాధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యువ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శివంపేట్‌లో మాజీ మంత్రి హరీష్ రావు రోడ్ షో

- వరి కొనుగోలులో తరుగు పెడుతున్న కాంగ్రెస్ పార్టీకి ఓట్లల్లో తరుగు పెట్టాలి
- సేవ చేసే అవకాశం కల్పించండి - బిఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రాంరెడ్డి





**శివ్వంపేట ప్రజాజ్యోతి :**వరి కొనుగోలులో తరుగు పెడుతున్న కాంగ్రెస్ పార్టీకి ఓట్లల్లో తరుగు పెట్టాలన్న హరీష్ రావు, శివంపేట మండల కేంద్రంలో ఆదివారం రాత్రి పది గంటలకు మాజీ మంత్రి హరీష్ రావు,స్థానిక ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి,చంద్ర గౌడ్,రమణ గౌడ్,జడ్పీటిసి మహేష్ గుప్తా,ఎంపీపీ కల్లూరు హరికృష్ణ,వైస్ ఎంపీపీ రమాకాంత్ రెడ్డి,శివంపేట మండల బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు కలిసి మెదక్ బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకటట్రామి రెడ్డి కి మద్దతుగా శివంపేట మండల కేంద్రంలో రోడ్ షో నిర్వహించారు,ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఉద్దెర మాటలు చెప్పడం తప్ప ...జనాలను ఉద్దరించింది లేదని ఆరోపించారు.కాంగ్రెస్ పార్టీ నీ నమ్మి ఓట్లు వేస్తే ప్రజలను నట్టేట ముంచారని అన్నారు.కాంగ్రెస్ పార్టీ పాలన లో అన్ని వర్గాల వారు గోస పడుతున్నారు.కేసిఆర్ పరిపాలన లో సంక్షేమం , అభివృద్ధి అందరికీ అందిందని తెలిపారు.కాంగ్రెస్ వాళు ్ళ రాగానే కరెంట్ కోతలు, మోటర్ కాలుడు స్టార్ట్ ఐనదన్నారు .పదేళ్ళ బీజేపీ పాలన లో ప్రజల కోసం చేసింది ఏమీలేదని దుయ్యాబట్టారు .బీజేపీ ప్రభుత్వం ధరలు పెంచి ప్రజలపై భారం మోపింది తప్ప అభివృద్ధి శూన్యం అన్నారు.కాంగ్రెస్ పార్టీ మెడలు వంచేది కేవలం బి అర్ ఎస్ పార్టీ మాత్రమేనని స్పష్టం చేశారు.హామీల అమలు కోసం అసెంబ్లీ లో కాంగ్రెస్ ప్రభుత్వంను నిలదీస్తామన్నారు.కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాల వారిని మోసం చేసింది.రాజీనామా విషయం లో రేవంత్ రెడ్డి తోక ముడిచి పారిపోయిండని ఏద్దేవా చేశారు.రైతులకు 500 బోనస్ ఇస్తామని చెప్పి మాట తప్పారు.వరి కొనుగోలులో తరుగు పెడుతున్న కాంగ్రెస్ పార్టీకి ఓట్లల్లో తరుగు పెట్టాలని కోరారు.కాంగ్రెస్ పార్టీకి పార్లమెంట్ ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలన్నారు .హామీల అమలు కోసం అసెంబ్లీ లో గట్టిగా కొట్లడాలంటే బి అర్ ఎస్ పార్టీ గెలిపించాలని పిలుపునిచ్చారు. రేవంత్ రెడ్డి కీ పరిపాలన చేతగాక తిట్ల పురాణం మొదలు పెట్టాడని విమర్శించారు .తెలంగాణ ప్రజలకు కేసీఆరే శ్రీ రామ రక్ష అన్నారు.కాంగ్రెస్ వాళ్ళు కొత్త జిల్లాలను తక్కువ చేయడానికి కమిషన్ వేస్తారట.కొత్త జిల్లాలను కాపాడుకోవాలంటే కాంగ్రెస్ పార్టీ నీ ఓడించాలన్నారు.కాంగ్రెస్ పార్టీ పాలన ధరలు పెరిగాయి.కాంగ్రెస్, బీజేపీ పార్టీ లను ఓడించి పార్లమెంట్ ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలన్నారు.బీడీ కార్మికులకు కుడా బీజేపీ ప్రభుత్వం జిఎస్టి విధించిందన్నారు .పుర్రె గుర్తు పెట్టీ కాంగ్రెస్ పార్టీ బీడి కార్మికులను ముంచింది.కానీ బీడీ కార్మికులను అదుకున్నది కేవలం కేసిఆర్మాత్రమేనన్నారు.రేవంత్ రెడ్డి ముస్లిం లను దొఖ చేశాడు.క్యాబినెట్ లో ఒక్క మైనార్టీ కుడా మంత్రి పదవి ఇవ్వ లేదన్నారు .మెదక్ ఎంపీ గాబిఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామి రెడ్డి గెలిపించాలని కోరారు.

**సేవ చేసే అవకాశం కల్పించండి: అభ్యర్థి వెంకట్రాంరెడ్డి**

మెదక్ పార్లమెంటు ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పిం చాలని అభ్యర్థి వెంకట్రాంరెడ్డి కోరారు.బీజేపీ పార్టీ అభ్యర్థి రఘునందన్ రావు ను దుబ్బాక ప్రజలు చిత్తు చిత్తుగా ఓడించారన్నారు.మెదక్ ప్రాంత అభివృద్ధి కోసం పార్లమెంట్ లో పోరాటం చేస్తా పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న యువత కోసం ఉచిత కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేసి శిక్షణ ఇప్పిస్తానన్నారు. ట్రస్టు ను ఏర్పాటు చేసి నిరుపేదల పిల్లల చదువుల కోసం ఫీజులు కట్టి సహాయం చేస్తానన్నారు .రోడ్ షోలో ఏకే గంగాధర్ రావు తదితరులు ఉన్నారు.

# అంకిత భావంతో పనిచేసినప్పుడే ఉద్యోగానికి సార్థకత

### – భూక్య శంకర్ పదవి విరమణ సభలో
### – టీఎన్జీవో మెదక్ జిల్లా అధ్యక్షులు దొంత నరేందర్



**మెదక్ ప్రజాజ్యోతి :** విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసినప్పుడే ఉద్యోగానికి సార్థకత లభిస్తుందని టీఎన్జీవో మెదక్ జిల్లా అధ్యక్షులు దొంత నరేందర్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక టీఎన్జీవో భవన్లో వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఆ శాఖ సహాయ సంక్షేమ అధికారి మంగ నాగరాజు గౌడ్ అధ్యక్షతన జరిగిన వెనుకబడిన తరగతుల జిల్లా సంక్షేమ అధికారి భూక్య శంకర్ పదవి విరమణ ఆత్మీయ సమావేశంలో మాట్లాడారు. ఉద్యోగరీత్యా బదిలీలు, పదోన్నతులు మరియు పదవి విరమణ సహజమని వాటిని సంతోషంగా స్వీకరించాలని, ఎన్ని సంవత్సరాలు సర్వీసు చేశామన్నది ప్రధానం కాదని చేసినంతకాలం ఏ విధంగా చేశామన్నదే ప్రధానమని విద్యార్థుల సంక్షేమంతో పాటు వారి అభ్యున్నతికి పాటుపడుతూ విద్య, వైద్యం, క్రీడా ఆర్థిక, సామాజిక, అనేక రంగాలలో విద్యార్థుల ప్రతిభను వెలికి తీసే విధంగా కార్యక్రమాలు చేపడుతూ విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదిగే విధంగా ముందుకు వెళుతున్న సంక్షేమ అధికారులను అభినందించారు. శంకర్ వసతి గృహ సంక్షేమ అధికారి నుండి జిల్లా అధికారిగా పదవి విరమణ గావించడం అభినందనీయమని వారి సేవలను కొనియాడారు. అనంతరం జిల్లా కార్యదర్శి మినికె రాజ్ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు గైని గంగారం, మైనారిటీ సంక్షేమ అభివృద్ధి అధికారి జమ్లా నాయక్ లతో కలిసి శంకర్ దంపతులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో జిల్లా ఉపాధ్యక్షులు మంగ మనోహర్, ఎండి ఫజులుద్దీన్, కోటి రఘునాథరావు, సంయుక్త కార్యదర్శి పంపరి శివాజీ, వసతి గృహ సంక్షేమ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు కే శేషాచారి, సహాధ్యక్షులు ప్రణయ్, ఏ ఎస్ డబ్ల్యూ ఓ లింగేశ్వర్, సంక్షేమ అధికారులు శ్రీనివాస్, నరసింహులు, భాను సింగ్, మహేందర్, సత్యనారాయణ, స్వామి, గాయత్రి, జ్యోతి, పున్నమ్మ, రేణుక, ఉమా, దీపా, జుబేరా, సుజాత, బాబు, శంకర్ కుటుంబ సభ్యులు బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# భాజపాలో చేరిన యువకులు



**కొల్చారం ప్రజాజ్యోతి :** మండలం లోని అంసా నిపల్లి గ్రామానికి చెందిన 25 మంది మెదక్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి మాధవనేని రఘునందన్ రావు సమక్షంలో బిజెపి లో చేరారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర బిజెపి నాయకులు వాల్దాస్ మల్లేష్ గౌడ్ , రాష్ట్ర ఓబీసీ ఉపాధ్యక్షులు పాపగారి రమేష్ గౌడ్ , మెదక్ జిల్లా ఓబీసీ అధ్యక్షులు గడ్డం కాశినాథ్ ,మండల పార్టీ అధ్యక్షులు పార్టీ అధ్యక్షులు పాతురి దయాకర్ గౌడ్, ఓబీసీ మెదక్ జిల్లా ఉపాధ్యక్షులు చింతల యాదగిరి, అంసానిపల్లి శక్తి కేంద్రం ఇంచార్జి కమ్మరి వెంకటేశం, బూత్ అధ్యక్షులు గంగాపురం రవీందర్ గౌడ్, ప్రధాన కార్యదర్శులు కుమ్మరి శివ, దర్జీ మురళి, సత్య గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో తాగునీటి సమస్య రాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలి

### – ఎంపీపీ కల్లూరి హరికృష్ణ




**శివంపేట ప్రజాజ్యోతి:** శివంపేటమండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో మండల అధ్యక్షులు ఎంపీపీ కల్లూరి హరికృష్ణ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు ఎంపిటిసిలు గ్రామ సమస్యలను ఎంపీపీ కల్లూరి హరికృష్ణ దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా ఎంపీపీ కల్లూరి హరికృష్ణ మాట్లాడుతూ మండలంలోని వివిధ గ్రామాలలో తాగునీటి సమస్య రాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. అనంతరం వైస్ ఎంపీపీ రమాకాంత్ రెడ్డి మాట్లాడుతూ కొత్తపేటలో రేషన్ డీలర్ సమయపాలన పాటించడం లేదని ఇష్టానుసారంగా సమయపాలన లేకుండా సరుకులు పంపిణీ చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆప్షన్ సభ్యులు మన్సూర్ బాయ్, మండల కోసం సభ్యులు లాయక్ బాయ్ ,మండల పరిషత్ అభివృద్ధి అధికారి నాగేశ్వర్,మండలంలోని వివిధ శాఖల అధికారులు గ్రామ సర్పంచులు,ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీకి అన్ని వర్గాల ఆదరణ: ఈటల రాజేందర్



**మౌలాలి, ఏప్రిల్ 29, (ప్రజాజ్యోతి):** బిజెపికి అన్ని వర్గాలు నుంచి రోజు రోజుకు విపరీతమైన ఆదరణ లభిస్తుందని మల్కాజిగిరి బీజేపీ ఎంపీ అభ్యర్థి ఈటెల రాజేందర్ అన్నారు. టీడీపీ సీనియర్ నేత సుధీర్, అడ్వకేట్, ఫోరమ్ ఫర్ బెటర్ మల్కాజిగిరి వైస్ ప్రెసిడెంట్ రాకేష్ తది తరులు సోమవారం బీజేపీ సీనియర్ నేత మేకల మోహన్ యాదవ్ ఆధ్వర్యంలో బీజేపీలో చేరారు. మల్కాజిగిరి బీజేపీ ఎంపీ అభ్యర్థి ఈటెల రాజేందర్ సమ క్షంలో వారు బిజెపి కండు వా కప్పుకున్నారు. అనం తరం ఈటల రాజేందర్ మాట్లాడుతూ..ప్రధాని నరేంద్ర మోదీ నాయక త్వాన్ని ముగ్ధులై యువత స్వచ్ఛందంగా బీజేపీలో చేరుతున్నారని తెలిపా రు. వచ్చే ఎన్నికల్లో మల్కాజిగిరి లో బీజేపీ అఖండ మెజారిటితో విజయం సాధించేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. ఈ సంద ర్భంగా బీజేపీలో చేరిన సుధీర్,రాకేష్ లు మాట్లా డుతూ...వికసిత్ భారత్ లక్ష్యంగా దేశంలో ప్రధాని నరేంద్ర మోదీ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకా లకు ఆకర్షితులమై తాము బిజెపి పార్టీలో చేరుతు న్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు భాను, కృష్ణ, శ్రీలత రెడ్డి, దీప్తి, సంధ్య, వేణు, మహేష్ యాదవ్, రాజు, శేఖర్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల తరువాత ఆరు గ్యారెంటీలకు 'కాంగ్రెస్' తిలోదకాలు: రాగిడి రజినీ రెడ్డి



**మల్కాజిగిరి, ఏప్రిల్ 29, (ప్రజాజ్యోతి):** లోక్ సభ ఎన్నికల తరువాత ఆరు గ్యారెంటీ హామీలకు సీఎం రేవంత్ రెడ్డి తిలోదకాలు ఇస్తారని రాగిడి రజినీ రెడ్డి అన్నారు. సోమవారం ఆమె, గౌతమ్ నగర్ డివి జన్ కార్పొరేటర్ మేకల సునీతరాము యాదవ్ తో కలిసి హిల్ టాప్ కాలనీ లో ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, త్వరలో జరగబోయే ఎన్నికల్లో మల్కాజిగిరి పార్లమెంట్ నియోజక వర్గం బిఆర్ ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మా రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర అభివృ ద్ధి కావాలంటే అది 'కేసీఆర్' తోనే సాధ్యమని తెలిపారు. ఈ సందర్భంగా బీఆర్ ఎస్ ప్రభుత్వం హయంలో కేసీఆర్ చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకా లను ఆమె వివరించారు. ఇవన్నీ గమనించి ఈ ఎన్నికల్లో ప్రజలు' కారు' గుర్తు కు ఓటు వేసి, మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించాలని అభ్యర్థిం చారు. డివిజన్ కార్పొరేట ర్ మేకల సునీతరాము యాదవ్ మాట్లాడుతూ, మల్కాజిగిరి పార్లమెంట్ నియోజక వర్గం సమగ్రా భివృద్ధికి ఈ దఫా ఓటర్లు 'కారు' గుర్తు కు ఓటు వేసి బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజారి టీతో గెలిపించాలని కోరా రు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## దేశ భవిష్యత్తు కోసం 'బీజేపీ'ని గెలిపించండి: ఈటల జమున



**మౌలాలి,ఏప్రిల్ 29 (ప్రజాజ్యోతి):** దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపి స్తున్న ప్రధాని మోడి మరో సారి ప్రధాని కావాలంటే, కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి మల్కాజిగిరి పార్లమెంట్ స్థానం నుండి బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్ ను భారీ మెజా రిటీతో గెలిపించాలని ఆయన సతీమణి ఈటల జమున కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం ఆమె, మౌలాలిలో డివి జన్ కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ తో కలిసి అక్షిత హైట్స్ అపార్ట్ మెంట్ లో నిర్వహించిన స్ట్రీట్ కార్నర్ మీటింగ్ లో పాల్గొ న్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...దేశం కోసం,ధర్మం కోసం మనస్సాక్షితో ఓటు వేయాలని కోరారు. 'కమలం పువ్వు' గుర్తుకు ఓటు వేసి బీజేపీ ని గెలిపించాలని కోరారు. ప్రధాని మోడి దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించటంతో పాటు రాబోయే రోజులలోప్రపంచాన్ని శాసించే దిశ గా ముందుకు తీసుకు పోతారన్న విశ్వాసాన్ని వెలిబుచ్చారు. కార్పొరే టర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ మాట్లా డుతూ.. తెలంగాణ ఉద్యమకారుడు, ప్రజా నాయకుడు,నిష్కళంక నేత ఈటల రాజేందర్ ను గెలిపించుకొని పార్లమెంట్ కు పంపాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన వక్త వాసుదేవరావు, మౌలాలి డివిజన్ అధ్యక్షుడు అని పెద్ది సాయిబాబు, ప్రచార కమిటీ చైర్మన్ లింగారా వు, మురళి,జగదీష్ యాదవ్, కిరణ్,శివ, స్థానికులు పాల్గొన్నారు

## వంద రోజుల్లో ఐదు గ్యారెంట్ పథకాలు అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే

### – పోతుల వినోద్ యాదవ్

**మౌలాలి,ఏప్రిల్ 29, (ప్రజాజ్యోతి):** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికా రంలోకి వచ్చిన వంద రోజుల్లో ఆరు గ్యారెంటీ లలో 5 గ్యారెంటీలను అమలు చేయడం జరిగిం దని ఈ ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి, సీఎం రేవంత్ రెడ్డికే దక్కుతుం దని ఆ పార్టీ మౌలాలి డివిజన్ అధ్యక్షుడు పోతుల వినోద్ యాదవ్ అన్నారు. ఎన్నికల ప్రచా రంలో భాగంగా ఆదివారం రాత్రి కాంగ్రెస్ మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థిని పట్నం సునీత మహేందర్ రెడ్డి కి మద్దతుగా సీఎం రేవంత్ రెడ్డి మల్కాజిగిరి నియోజ క వర్గంలోని కౌకూర్ లో నిర్వహించిన రోడ్ షో కార్యక్రమానికి ఆయన మౌలాలి నుండి పార్టీ శ్రేణులతో కలిసి వెళ్లారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే, పార్లమెంట్ నియోజకవర్గం ఇన్ ఛార్జ్ మైనంపల్లి హన్మంతరావు సహకారంతో రేవంత్ రెడ్డి ని కలిశారు. సీఎం సభ విజయవంతం కావడం పట్ల వినోద్ యాదవ్ హర్షం వ్యక్తం చేశారు. పేదలందరికి సంక్షేమ ఫలాలు అందించడం 'కాంగ్రెస్' తోనే సాధ్యమ న్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల ప్రభుత్వమని తెలిపారు. అధికారంలోకి వచ్చిన 48 గంటల్లోనే సీఎం రేవంత్ రెడ్డి, మహి ళలకు ఉచిత ఆర్టీసీ బస్ సదు-పాయాన్ని కల్పించా రని చెప్పారు. గత పదే ళ్ళలో బిఆర్ఎస్ ప్రభు త్వం పేదలకు డబుల్ బెడ్ రూం ఇళ్ళు ఇవ్వలే దని, కనీసం కొత్త రేషన్ కార్డులు ఇవ్వలేక పోయా రని విమర్శించారు. కానీ, కాంగ్రెస్ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీ లను సీఎం రేవంత్ రెడ్డి దశల వారీగా అమలు చేస్తున్నారని కొనియా డారు. పదేళ్ళ పాలనలో బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్ర ఖజానాను ఖాళీ చేసి, రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి తోసిందని విమర్శించారు. పేదల సంక్షేమం కోసం పని చేస్తు న్న కాంగ్రెస్ ప్రభుత్వం పని తీరును గుర్తించి, ఈ ఎన్ని కల్లో మల్కాజిగిరి ప్రజలు 'చేతి' గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిని పట్నం సునీత మహేందర్ రెడ్డి మని భారీ మెజారిటీ తో గెలిపించాలని ఈ సందర్భంగా పోతుల వినో ద్ యాదవ్ మల్కాజిగిరి నియోజకవర్గం ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ మౌలాలి డివి జన్ నాయకులు ఫరూక్, సలీమ్, తదితరులు పాల్గొన్నారు.

